ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739


# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 51 | బుధవారం 19 నవంబర్, 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati





# బ్రహ్మాండం శ్రీ సత్యసాయీశ్వరుని రథోత్సవం



## కన్నుల పండువలా భగవాన్ శ్రీ సత్యసాయి రథోత్సవం.. భారీ సంఖ్యలో హాజరైన జనం

## పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించిన సెంట్రల్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ రాజు

## హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు.. రాష్ట్ర మంత్రులు

**పుట్టపర్తి, బాబ్‌జాన్..మా..**

**భగవాన్** శ్రీసత్యసాయి బాబా శత జయంతి మహోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం శ్రీ సత్యసాయీశ్వరుని రథోత్సవం కన్నుల పండువలా జరిగింది.ప్రతి ఏటా చెక్కతో తయారు చేసిన తేరు వుండేది. కాగా ఈ ఏడాది భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి కావడంతో వెండి రథాన్ని తయారు చేసారు. ముందుగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌రాజు సత్యమ్మ ఆలయం వద్ద వున్న వెండి రథానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. కనీవినీ ఎరుగని రీతిలో హాజరైన జనం మధ్య శ్రీ సాయీశ్వరుని రథోత్సవం తరలి వెళ్తుండగా భక్తాదులందరూ భగవాన్ శ్రీ సత్యసాయి నామస్మరణ జపం చేశారు. శ్రీ సాయి..జై సాయి అంటూ సాయినామంతో మారుమ్రోగింది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పలువులు వేషధారణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురువయ్యల మురళీగానం, అడవి చెంచుల నెమలి నాట్యం, కోయదొరల డప్పువాయిద్యాలు, నాయీ బ్రాహ్మణుల మంగళ వాయిద్యాలు, మహిళల సాంప్రదాయ కోలాటాలు, విద్యార్థినుల మూకీ నాట్య ప్రదర్శనలు, నరసింహస్వామి, వరాహ అవతారాలతో వున్న ప్రతిమల విన్యాసాలు, భక్తాదుల భజనలు, విద్యార్థుల సంకీర్తనలు, కాషాయి వస్త్రాలు ధరించిన విద్యార్థుల మంత్రోచ్ఛరణలతో శ్రీ సత్యసాయీశ్వరుని రథోత్సవం కొనసాగింది. రథోత్సవం ముందుకు సాగుతున్న సమయంలో ఇరుపక్కల ఇళ్లపై వున్న భక్తాదులు పూలు జల్లుతూ భక్తిని చాటుకున్నారు. (మిగతా 2లో)

---

## బీహార్ సీఎంగా 20న

# నితీష్ ప్రమాణం

## ఏపి సిఎంకు ఆహ్వానం

**అమరావతి, నవంబర్ 18 :**

బీహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుకు ఆహ్వానం అందింది. ఈకార్యక్రమానికి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేశ్ వెళ్లనున్నారు. బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారిప్రమాణ స్వీకారం (మిగతా 2లో)

## 10రోజుల పాటు వైకుంఠ

# ఏకాదశి దర్శనాలు

## డిసెంబర్ 30నుంచి జనవరి 8 వరకు

**తిరుమల, నవంబర్ 18 :**

శ్రీవారి భక్తులకు శుభవార్త చెబుతూ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30వ తేదీ నుండి (మిగతా 2లో)

## నేడు కడపలో

# అన్నదాతా సుఖీభవ

## రైతులకు నగదు బదిలీ చేయనున్న చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 18 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్' కార్యక్రమంలో పాల్గొననున్నారు. అక్కడే రైతుల ఖాతాల్లో నగదు జమచేయనున్నారు. సిఎం పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 1 గంటకు హెలికాప్టర్‌లో పెండ్లిమర్రికి చేరుకోనున్న సీఎం.. అనంతరం వెల్లటూరులోని మన గ్రోమోర్ ఎరువుల సెంటర్‌ను పరిశీలించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1.40 గంటలకు పెండ్లిమర్రిలో నిర్వహించే ప్రజావేదిక ప్రోగ్రాంలో చంద్రబాబు పాల్గొంటారు. బుధవారం నాడు సాయంత్రం 4.20 గంటలకు చిన్నదొరసారి ప్లలెలో రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి మాట్లాడనున్నారు.

---

## మావోఇస్ట్ నేత

# హిడ్మా హతం

## మావోఇస్టులకు మరో ఎదురుదెబ్బ

## ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు హతం

**మారేడుపల్లి, నవంబర్ 18 :**



మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేకమంది లొంగిపోగా, పలువురు అగ్రేతలు పోలీస్ తూటాలకు బలయ్యారు. తాజాగా మరో అగ్రనేత హిడ్మా సైతం నేలకొరిగాడు. వచ్చే మార్చి లోగా నక్సల్స్‌ను అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనకుఅనుగుణంగా ఆపరేషన్ కగార్‌తో బలగాలు దూసుకు పోతున్నాయి. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురు కాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నారు. హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉన్నాయి. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మద్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక (మిగతా 2లో)

---

## పుట్టపర్తికి చేరుకున్న

# సిఎం చంద్రబాబు, లోకేష్

## హాజరైన డిప్యూటి సిఎం పవన్‌కళ్యాన్.. నేడు ప్రధాని మోడీ రాక

## మోడీకి స్వాగతం పలకునున్న సిఎం, డిప్యూటిసిఎం, మంత్రులు

**పుట్టపర్తి, నవంబర్ 18:**



శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శత జయంతి వేడుకలకు రాష్ట్ర సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాన్, మంత్రివర్యులు నారా లోకేష్‌లు హాజరయ్యారు. ముఖ్యంగా నేడు (19వ తేదీ) దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టపర్తికి రానున్నారు. శ్రీ సత్యసాయి ట్రస్టు ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ప్రధాని మోడీకి స్వాగతం పలకడంతో పాటు భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు సిఎం హాజరయ్యారు. ఈ నేపధ్యంలో సిఎం చంద్రబాబు నాయుడును పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ, వైద్యారోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, చీఫ్ సెక్రటరీ విజయానంద్, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఎంపీ బికేపార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎంఎస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, (మిగతా 2లో)

---



## చంద్రబాబునాయుడు

# ఆంధ్రుల ద్రోహి

## వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ఉరిబిగించే కుట్ర

## కార్మికులతో కలసి వైసీపీ పోరాటం

**తాడేపల్లి, నవంబర్ 18:**

విశాఖ స్టీల్ ప్లాంటుకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని మరోసారి ఆంధ్రుల ద్రోహిగా సీఎం చంద్రబాబు మారారని మాజీ మంత్రి విడదల రజిని ఫైర్ అయ్యారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి విడదల రజిని విశాఖ స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు ఉరి బిగించే కుట్ర చేశారన్నారు. కేంద్రంతో కుమ్మక్కై సంస్థ ప్రైవేటీకరణకు సీఎం స్కెచ్ వేశారని విడదల రజిని ఆరోపించారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ సంకేతాలు ఇస్తున్న చంద్రబాబు: విడదల రజిని సీఐఐ సదస్సులో 'వైట్ ఎలిఫెంట్' వ్యాఖ్యల వెనుక అర్థం అదేనంటూ ఆమె చంద్రబాబును టార్గెట్ చేశారు. ప్రైవేటీకరణకు అనుకూలమని చంద్రబాబు సంకేతాలు ఇస్తున్నారని పేర్కొన్న విడదల రజిని చంద్రబాబు విశాఖ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు పనిచేయకుండా తిని కూర్చున్నారని, వారి వల్లనే ప్లాంట్ కు నష్టం జరిగిందని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రైవేటీకరణ ఆలోచన చేస్తున్న కేంద్రానికి ఆయుధం అందించేలా ఉన్నాయన్నారు.నాడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకించిన జగన్ మాజీ మంత్రి విడదల రజిని ఎన్నికలకు ముందు విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు ఇచ్చిన మాటకు ఇప్పుడు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తి భిన్నంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఐదేళ్లపాటు ఆగిందని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు జగన్ వ్యతిరేకమని ఆరోజు వెల్లడించారని గుర్తుచేశారు. ప్రధాని మోదీకి కేంద్రానికి ఈ విషయాన్ని జగన్ నివేదించారని, బహిరంగసభలో లక్షలాది ప్రజలసాక్షిగా చెప్పారని పేర్కొన్నారు. సంపద సృష్టి పేరుతో చంద్రబాబు చేస్తుందిదే విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడే మార్గాలు సూచిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసినట్టుగా మాజీ మంత్రి విడదల రజిని తెలిపారు. ఆంధ్రుల మనోభావాలతో ముడిపడి ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారం పై చంద్రబాబు చౌకబారు విమర్శలు చేసి కార్మికులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నారన్నారు. (మిగతా 2లో)

---

## మార్చిలోనే మావోలను

# మట్టుపెట్టే ప్రణాళిక

- అమిత్ షా గడువుకు ముందే హిడ్మా హతం..
- పట్టుబడ్డ మావోల్లో రక్షణదళ కమాండర్ జ్యోతి..
- చాలమందికి గోండు తప్ప మరో భాష రాదని గుర్తింపు..
- ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధంతో ఎపిలోకి మావోలు
- ముందస్తు సమాచారంతోనే కూంబింగ్



**న్యూ ఢిల్లీ, నవంబర్ 18:**

నవంబరు 30లోపు హిడ్మా ఆటకట్టించాలని భద్రతా బలగాలను అమిత్‌షా ఆదేశించినట్లు సమాచారం. మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా మృతిచెందడం గమనార్హం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టులమధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు (మిగతా 2లో)

# బ్రహ్మాండం శ్రీ సత్యసాయీశ్వరుని రథోత్సవం

(మొదటి పేజి (తరువాయి)

అదేవిధంగా డ్రోన్‌లతో స్వామివారి రథోత్సవంపై పూల వర్షం కురిపించారు. స్వామి మందిరం వద్దకు రథం చేరుకోగానే పూజలు నిర్వహించారు. అక్కడిరి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర మంత్రులు సవితమ్మ, సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లెసింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితర ప్రముఖులు స్వామివారి రథాన్ని లాగి భక్తిని చాటుకున్నారు. అనంతరం స్వామి వారి రథంతోపాటు శ్రీ వేణుగోపాల స్వామి వారి ప్రతిమలు, భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి ప్రతిమలు పల్లకీలపై మోస్తూ ఊరేగించారు. పల్లకీ సేవలో పాల్గొనేందుకు భక్తాదులు ఎగబడ్డారు. స్వామి మందిరం వద్దనున్న గోపురం నుండి తిరిగి వెనక్కి రథోత్సవం కొనసాగింది. సత్యమ్మ సర్కిల్‌లో భారీగా వున్న ప్రజలు స్వామివారి రథంపై పూలు జల్లుతూ వీడ్కోలు పలికారు. రథం యథాస్థానంలోకి చేరుకోగానే సెంట్రల్ ట్రస్టీ రత్నాకర్‌రాజు పూజలు నిర్వహించి మహా హారతితో రథోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ సతీష్ పలువురు డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, ఇతర సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తాదులకు పలువురు అన్నప్రసాదాలు, నీటి సౌకర్యాని ఏర్పాటు చేసి భక్తిభావాన్ని చాటుకున్నారు.









# మావోఇస్టునేత హిడ్మా హతం

(మొదటి పేజి (తరువాయి)

సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు-భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య, అనుచరులతో కలిపి మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పర్వతి గ్రామానికి చెందిన స్థానిక మూరియా తెగకు చెందిన వ్యక్తి . 1981వ సంవత్సరంలో జన్మించిన హిడ్మా 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 2000 ప్రారంభంలో మావోయిస్ట్ ఉద్యమంలో చేరి, క్రమంగా అగ్రస్థానానికి ఎదిగాడు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్ట్), పీఎల్‌జీఏ బెటాలియన్ 1 కమాండర్‌గా దండకారణ్య ప్రాంతంలో (ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, దంతేవాడ ప్రాంతాలు) పనిచేస్తున్నాడు. 2010లో జరిగిన దంతేవాడ దాడి (76 సీర్పీఎఫ్ సిబ్బంది హతం), 2013 జీరామ్ ఘాటి నరమేధం వంటి పలు పెద్ద దాడుల్లో ప్రధాన సూత్రధారి హిడ్మా అని ఆరోపణలు ఉన్నాయి. ఏడాది హిడ్మా సీపీఐ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా పదోన్నతి పొందినట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. హిడ్మాను పట్టుకోవడం కోసం పోలీసులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ప్రకటించారు. అడవుల భౌగోళిక పరిజ్ఞానం, గెరిల్లా యుద్ధ వ్యూహాలు, స్థానిక నెట్‌వర్క్‌లను ఉపయోగించడంలో హిడ్మా సిద్ధహస్తుడు. దీంతో అతడిని భద్రతా దళాలు చాలా కాలం పట్టుకోలేకపోయాయి 2004 నుంచి ఇప్పటివరకు అతను 20కి పైగా ప్రధాన దాడుల్లో పాల్గొన్నట్లు భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. వేలాది మంది సిబ్బందితో పెద్ద ఎత్తున చేపట్టిన ఆపరేషన్లు కూడా హిడ్మాను పట్టుకోలేకపోయాయి. ఎట్టకేలకు మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో హిడ్మా, అతడి అనుచరులు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు చిక్కింది. భద్రతా బలగాలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో హిడ్మాతో సహా ఆరుగురు మరణించినట్టు పోలీసులు తెలిపారు.

# పుట్టపర్తికి చేరుకున్న సిఎం

(మొదటి పేజి (తరువాయి)

ప్రముఖ టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్, ప్రముఖ బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొననున్న ప్రధాని ఉదయం 10 గంటల ప్రాంతంలో ప్రధాని పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పవిత్ర మందిరం మరియు మహాసమాధిని సందర్శించి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10:30 గంటలకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొని, ఆయన జీవితం, బోధనలు మరియు శాశ్వత వారసత్వాన్ని స్మరించేందుకు రూపొందించిన స్మారక నాణెం, తపాలా స్టాంపుల సమితిని విడుదల చేస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.
పుట్టపర్తిలో కార్యక్రమాలు ముగిసిన అనంతరం ప్రధానమంత్రి తమిళనాడులోని కోయంబత్తూరుకు చేరుకుంటారు...
హాజరైన భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌ను మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాలోకేష్, పయ్యావుల కేశవ్‌లో మర్యాదపూర్వకంగా కలసి ముచ్చటించారు.





# మార్చిలోనే మావోలను మట్టుపెట్టే ప్రణాళిక

(మొదటి పేజి (తరువాయి)

మద్వి హిడ్మా మృతిచెందాడు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విధించిన డెడ్‌లైన్ కంటే ముందే హిడ్మా ను ఎన్‌కౌంటర్ చేశారు. ప్రస్తుతం జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే.. మార్చి కంటే ముందుగానే నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని అంచనావేశాయి. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయించారని గతంలో అమిత్ షా పేర్కొన్న సంగతి తెలిసిందే. హింసను, ఆయుధాలను వదిలేసి వారు లొంగిపోవాలని లేకపోతే మావోయిస్టుల అంతానికి ఆల్- అవుట్ ఆపరేషన్ నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మారేడుమిల్లి ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. విజయవాడ నగర శివారు న్యూ ఆటోనగర్‌లో పోలీసులకు చిక్కిన 28 మందిలో మావోయిస్ట్ పార్టీకి చెందిన కీలక సభ్యులు ఉన్నట్లు స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అధికారులు గుర్తించారు. వారిలో.. ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జికి రక్షణగా ఉన్న 9 మంది సుశిక్షితులైన కమాండోలు ఉన్నారని అధికారులు కనుగొన్నారు. దేవ్ జికి రక్షణ దళం కమాండర్ జ్యోతి సైతం విజయవాడ షెల్టర్ జోన్‌లో దొరికిన వారిలో ఒకరని అధికారులు వెల్లడించారు. మిగతా 19 మంది.. కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాకు రక్షణగా ఉన్న ప్లటూన్ సభ్యులని ఎస్ఐబీ అధికారులు వెల్లడించారు. వీరంతా ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన మావోయిస్టు పార్టీ వారని పేర్కొన్నారు. వీరికి గోండు బాషతో పాటు కొంతమందికి కొద్దిగా హిందీ తెలుసునని అధికారులు వివరించారు. దీంతో విచారణకు కొంత ఇబ్బందిగా మారిందని వారు చెబుతున్నారు. గోండు భాషతో పాటు చత్తీస్‌గడ్, జార్ఖండ్‌లలో మాట్లాడే భాష తెలిసి వారితో తెలుగులోకి అనువదించే వారి కోసం పోలీస్ అధికారులు అన్వేషణ చేస్తున్నట్లు తెలుస్తోంది.
అయితే తొలుత వీరు తమకేమీ తెలియదని ఎస్ఐబీ అధికారులకు చెప్పారని సమాచారం. ఆ తర్వాత కొన్ని విషయాలును స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో అధికారులకు వివరించినట్లు తెలుస్తుంది. ఇక న్యూ ఆటోనగర్‌లోని ఆటో మొబైల్ పరిశ్రమలో వివిధ రాష్ట్రాలకు చెందిన వారు పని చేస్తున్నారు. వారిలో అధిక శాతం మంది ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారు. దాంతో ఈ మావోయిస్టులంతా.. వీరితో కలిసిపోయి పని చేస్తూ పార్టీ ఆదేశాలను అనుగుణంగా నడుచుకోవాలని పట్టుబడిన మావోయిస్టులు నిర్ణయించినట్లు ఎస్ఐబీ విచారణలో చెప్పినట్లు సమాచారం.
ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధం, దాడులు పెరగడంతోనే మావోలు ఎపి వైపు వచ్చారని, అలా ఇక్కడ ఎన్‌కౌంటర్‌కు గురయ్యారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి



సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లోమావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై పోలీసులు ఉక్కుపాదం మోపటం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి వారు చేరుకు న్నారన్నారు. మావోయిస్టుల ఉద్యమాలకు ప్రజాదరణ లేదని పేర్కొన్నారు. జనజీవనస్రవంతిలోకి రావాలంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన పిలుపు నిచ్చారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఇప్పటికే మృతి చెందిన మావోయిస్టుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని చెప్పారు. మంగళవారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్ వివరాలను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.. వివరించారు. మరో ఐదుగురు మావోయిస్టులు ఘటనా స్థలం నుంచి తప్పించు కున్నారన్నారు. వారి కోసం కూంబింగ్ కొనసాగుతోందని చెప్పారు. మరణించిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా 28 హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నారని వివరించారు. అతడిపై అనేక రివార్డులు ఉన్నాయని గుర్తు చేశారు. హిడ్మా కదలికలపై గత మూడు వారాలు నుంచే సమాచారం ఉందన్నారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతోపాటు అతడి అనుచరులు మరణించారని విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి ధృవీకరించారు. మంగళవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కోసం కూంబింగ్ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అలాగే మావోయిస్టుల కదిలకపై నిఘా ఉంటుందని తెలిపారు. మావోయిస్టులపై ఇతర రాష్ట్రాల్లో పోలీస్ నిఘా అధికంగా ఉండడంతో ఆగ్రనేతలంతా ఏవోబీలోకి ప్రవేశిస్తున్నారని వివరించారు. విశాఖ రేంజ్‌లో మావోయిస్టులకు ఆశ్రమ పొందేందుకు చోటు లేదన్నారు. భవిష్యత్తు ముందని..గంజాయి వద్దని యువత ఆయన సూచించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా చైతన్యం కల్పించడం కోసం అభ్యుదయ సైకిల్ యాత్ర చేపట్టామని డీఐజీ స్పష్టం చేశారు. అనంతరం నర్సీపట్నం డి.ఎస్.పి కార్యాలయంలో వార్షిక తనిఖీల్లో భాగంగా వివిధ నేర చరిత్రలపై రికార్డులను విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి పరిశీలించారు.

# వైకుంఠ ఏకాదశి దర్శనాలు



(మొదటి పేజి (తరువాయి)

వచ్చే సంవత్సరం జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనావకాశం అందుబాటులో ఉండనుంది. టిటిడి బోర్డు సమావేశ వివరాలను ఛైర్మన్ బిఆర్ నాయుడు మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 164 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. మొదటి 3 రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.. వైకుంఠ దర్శనాల ప్రారంభయ్యే మూడు రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనం రద్దు చేయబడ్డాయని.. జనవరి 2 నుండి టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించింది.. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రూ.300 దర్శన టికెట్లు 15,000 వేల చొప్పున విడుదల చేయనున్నారు.. శ్రీవాణి దర్శనాలకు సంబంధించిన టికెట్లు 1,000 చొప్పున అందుబాటులో ఉంచుతారు.. ఈ టికెట్లు సాధారణ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతాయి. మొదటి మూడు రోజులకు ఈ-డిప్ సిస్టమ్ ద్వారా అంటే, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1వ తేదీల దర్శనాలకు అనుమతి ఇస్తారు.. ఈ-డిప్ ద్వారా టికెట్లు కేటాయింపు జరుగుతుంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేన్ అవకాశం ఉంటుంది.. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్ల కేటాయిస్తారు.. టీటీడీ వెబ్‌సైట్‌తో పాటు.. మొబైల్ యాప్, వాట్సాప్ సిస్టమ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. వైకుంఠ ద్వారా దర్శనం సందర్భంగా స్థానికులకు ప్రత్యేక కేటాయింపులు చేసింది టీటీడీ.. తిరుమల?తిరుపతి ప్రాంత భక్తులకు.. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకి 5,000 టోకెన్లు కేటాయించ నున్నారు. ఈ ఏడాది వైకుంఠ దర్శనాల సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనం, ప్రత్యేక దర్శనం ఏడు రోజులపాటు రద్దు చేయబడింది. అత్యవసరంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే దర్శనం కల్పించబడుతుంది అని టీటీడీ స్పష్టం చేసింది.. క్యూలైన్‌లో నేరుగా నిల్చుని వచ్చే భక్తులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. తిరుమలలో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కాగా, వైకుంఠ ద్వారా దర్శనానికి ప్రతీ ఏడాది భక్తులు తిరుమలకు పెద్ద సంఖ్యలు తరలివచ్చే విషయం విదితమే. ఇకపోతే పరకామణి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఎవ్వరినీ వదలరాదని బోర్డు కోరింది. తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు.

అలాగే అమరావతిలో వేంకటేశ్వరాలయం శంకుస్థాపనలో సిఎం పాల్గొంటారని ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు.

# చంద్రబాబు ఆంధ్రుల ద్రోహి

(మొదటి పేజి (తరువాయి)

సంపద సృష్టి పేరుతో చంద్రబాబు సూట్ కేసు కంపెనీలకు ప్రభుత్వ భూములను కేటాయించి వారికి సంపద సృష్టించి పెడుతున్నాడని విడదల రజని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం అయితే లక్షల మందిపై ప్రభావం రాష్ట్రంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఇప్పుడు ఆచరణ సాధ్యం కాని విజన్ 2047 అంటూ డ్రామా చేస్తున్నాడని మండిపడ్డారు. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్లో 32 విభాగాలను ప్రైవేటుపరం చేశారని, సంస్థలో కొత్త ఉద్యోగాల భర్తీ లేదని, ప్లాంట్ కార్మికులకు యాజమాన్యం జీతాలు బకాయి పెట్టిందని ఆమె ఆరోపించారు. కూటమి ప్రభుత్వ వైఖరితో 20వేల మంది శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలు పరోక్షంగా లక్షలాదిమందిపైన దీని ప్రభావం పడుతుందన్నారు. వైసీపీ పక్షాన కార్మికులతో పోరాటం చేస్తాం కూటమి ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవాలని మాజీ మంత్రి విడదల రజని డిమాండ్ చేశారు. వైసిపి పక్షాన సంస్థ కార్మికులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. వారికి న్యాయం జరిగే వరకు వైసీపీ విరమించేది లేదని ఆమె స్పష్టం చేశారు.

# 21న నితీష్ ప్రమాణం

(మొదటి పేజి (తరువాయి)

చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఈ ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టం కట్టాడు. జేడీ (యూ) అధినేత నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఏఐని గుడ్డిగా నమ్మొద్దు

## ప్రత్యామ్నాయాలను కూడా అన్వేషించాలి

## గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్

**లండన్, నవంబర్ 18 :**



ఏఐని గుడ్డిగా నమ్మి మోసోవద్దని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ హెచ్చరిక చేశారు. ఏఐ ఇచ్చే సమాధానాలను గుడ్డిగా నమ్మొద్దంటూ యూజర్లకు సూచించారు. అలాగే, ఏఐ కంపెనీలకూ కీలక సూచన చేశారు. ఏఐ పెట్టుబడుల బూమ్ ఏ దశలోనైనా పగిలిపోవచ్చని, అందుకు కంపెనీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ప్రభావానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో మౌలిక సదుపాయాలు, పరిశోధనలపై 5 బిలియన్ పౌండ్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బీబీసీకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత ఏఐ మోడళ్లలో తప్పులు చేసే అవకాశం ఉందని, అందువల్ల ఇతర టూల్స్‌తోనూ సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం అవసరమని సుందర్ పిచాయ్ అభిప్రాయపడ్డారు. ఏఐపైనే ఆధారపడకుండా, విభిన్న మాధ్యమాలతో కూడిన సమాచార వ్యవస్థ ఉండటం ముఖ్యం అని పేర్కొన్నారు. 'ఆ కారణంగానే ప్రజలు గూగుల్ సెర్చ్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. కచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు మేం చాలా కృషి చేస్తాం' అని ఆయన చెప్పారు. సృజనాత్మక రచన వంటి విషయాల్లో ఏఐ ఉపయోగకరమే అయినా.. ఏఐ చెప్పిందంతా నమ్మడం సరికాదని పిచాయ్ చెప్పారు. ఈ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతలో కూడా కొన్ని పొరపాట్లు తప్పవని ఆయన తెలిపారు. ఇటీవల గూగుల్ తన జెమినీ చాట్‌బాట్ ఆధారిత ఏఐ మోడ్‌ను సెర్చ్‌లో ప్రవేశపెట్టింది. వినియోగదారులకు నిపుణులతో మాట్లాడుతున్న అనుభవం ఇవ్వడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుత ఏఐ పెట్టుబడుల వృద్ధి రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ, దానిలో అహేతుకత కూడా కనిపిస్తోందన్నారు. చిప్‌ల నుంచి యూట్యూబ్ డేటా వరకు, మోడళ్ల నుంచి ఫ్రాంటియర్ సైన్స్ వరకు అన్ని సాంకేతిక సెగ్మెంట్‌లను స్వయంగా కలిగి ఉండటం వల్లే ఏఐ మార్కెట్‌లో ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకునే స్థాయిలో గూగుల్ ఉందని పిచాయ్ అన్నారు. అలాగే యూకేలో తమ పెట్టుబడులు విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.

# ఎన్‌కౌంటర్లతో మానవ హననం

## కేంద్రానివి జంగిల్‌రాజ్ విధానలు: కూనంనేని

**హైదరాబాద్, నవంబర్ 18 :**

మావోయిస్టులను చంపుకుంటూ పోవడమంటే మానవ హననం తప్ప మరొకటి కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు జంగిల్ రాజ్ పరిపాలనకు పరాకాష్ట అని పేర్కొన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల పోలీసులు కూడా ఇందులో పావులుగా మారారని ఆయన మండిపడ్డారు. ఈ రోజు మారేడుమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్, అంతకుముందు మావోయిస్టులపై జరిగిన ఎన్‌కౌంటర్స్ మొత్తం ఫేక్ అని కూనంనేని అన్నారు. బూటకపు ఎన్ కౌంటర్స్‌తో మనుషులను చంపుకునే వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా లేదని కూనంనేని సాంబశివ రావు ౖ÷ర్ అయ్యారు. మావోయిస్టులు ఏదైనా నేరాలు చేసివుంటే వారిని అరెస్టు చేసి, చట్టభద్ధంగా విచారణ జరిపించాలే తప్ప ఇలాంటి ఫేక్ ఎన్‌కౌంటర్‌లు చేయడం విచారణకరమన్నారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై విచారణ జరిపించాలని కూనంనేని సాంబశివ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పెన్నానదిలో ఆక్రమణల తొలగింపుకు సర్వే

**పామిడి, నవంబర్ 18:**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెన్నానదిలో ఆక్రమణల తొలగింపుకు అధికారులు సర్వే చేపట్టారు. పెన్నానది పరివాహక ప్రాంతం ఎంతవరకు ఆక్రమణలకు గురైంది, అందులోని పంటల సాగు ఎవరి ఆధీనంలో ఉన్నాయంటూ మైనర్ ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు మంగళవారం సర్వే చేపట్టారు. నివేదికను అందజేసి తదుపరి చర్యలకు ఉపక్రమిస్తామని తెలియజేశారు. పెన్నానది ఆక్రమణ పొలాలను మైనర్ ఇరిగేషన్ డీఈ శ్రీనాథ్ రెడ్డి, జేఈ విజయ్, తహశీల్దార్ షర్మిల, ఎస్ఐ రవిప్రశాద్, విఆర్ఓ నాగప్ప, మండల సర్వేయర్ సచివాలయాల సర్వేయర్లు పరిశీలించారు.
ఇదిలావుండగా పెన్నానది పరివాహక ప్రాంతంలోని ఆక్రమణలను తొలగించటానికి గతంలో పలుమార్లు సర్వేలు జరిపిన అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. మరి ఇప్పుడైనా సర్వే నివేదిక అనంతరం ఆక్రమణలను తొలగించి పెన్నానది పరివాహక ప్రాంతాన్ని పరిరక్షిస్తారా లేక షరా.మామూలే అంటూ వ్యవహరిస్తారా అన్నది తేలాల్సివుందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం .


పెన్నాలో ఆక్రమణల తొలగింపుకు సర్వే చేస్తున్న అధికారులు

# పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించటమే ఎమ్మెల్యే గుమ్మనూరు లక్ష్యం

### గుత్తి మార్కెటుయార్డు వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్ ..

**పామిడి, నవంబర్ 18:**
ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గుత్తి మార్కెటు యార్డు వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్ పేర్కొన్నారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చీ, ఎస్ఎఫ్ఎస్ పాఠశాలకు రాకపోకలు సాగించే రోడ్డు అధ్వాన్నంగా ఉందని వెంటనే రోడ్డు పునరుద్దరించాలని స్థానికులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ దృష్టికి తీసుకురాగ స్పందించి వారు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గుత్తి మార్కెటుయార్డు వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్ అస్తవ్యస్థంగా మారిన రోడ్డుకు గ్రావెల్ వేయించి మరమ్మత్తు పనులను చేయిస్తుండటంతో ఎస్ఎఫ్ఎస్ పాఠశాలకు యజమాన్యం, సిఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.


గ్రావెల్ తో రోడ్డు మరమ్మతుపనులు చేయిస్తున్న కొట్టం మాలిక్

# శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జేసీ సోదరులు

**తాడిపత్రి, నవంబర్ 18:**
పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ రాజరాజేశ్వరి దేవి దేవాలయంలో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మెగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పివి కృష్ణారెడ్డి, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు జేసీ పవన్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆలయ అర్చకులు రవిశర్మ స్వామి కృష్ణారెడ్డి, జేసీ పవన్ రెడ్డిలకు ఆలయ చిత్రపటాలను అందజేశారు. అనంతరం తాడిపత్రి ప్రాంతంలో నిర్మితమవుతున్న ఎన్ హెచ్544డి హైవేని యందు పర్యటించారు.


జ్ఞాపికలను అందజేస్తున్న దృశ్యం

# పరిశుభ్రత పచ్చదనంపై శిక్షణ

### ఎంపీడీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీటీవో శశికళ..

**యాడికి, నవంబర్ 18 :**
గ్రామాలలో పరిశుభ్రం పచ్చదనంపై యాడికి ఎంపీటీవో సమావేశ భవనంలో మంగళవారం ఎంపీటీవో వీరరాజు. డిప్యూటీ ఎంపీటీవో శశికళ మండలంలోని సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజులపాటు జరుగుతుంది. 18న సర్పంచులు, కార్యదర్శులు, ఉప సర్పంచులకు, 19న అల్లి గ్రామపంచాయతీ ఈవో లీడర్లు. ఎస్హెచ్ఈ మెంబర్లు, 21న గ్రీన్ అంబాసిడార్లు, గ్రీన్ గార్డ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. 21వ తేదీ యాడికి గ్రామ పంచాయితీ పరిధిలో శిక్షణ తీసుకున్న టీమ్ 5 లో అన్ని వీధులలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇంటింటికి వెళ్లి పరిశుభ్రతపై తడిచెత్త పొడిచెత్త వేరువేయడం, తాగునీటి ఆదాపై అవగాహన కలిగిస్తారు. 21వ తేదీ యాడికి గ్రామంలో కమిటీ ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో సర్పంచ్ అధ్యక్షులుగాను. పంచాయతీ సెక్రెటరీ కన్వీనర్ గా. వార్డ్ నెంబర్లు. సహకార సంఘం సభ్యులు. ఏఎన్ఎంలు అంగన్వాడి కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు. మహిళా పోలీసులు. అసిస్టెంట్ ఇంజనీర్లో. మహిళా సంఘం సభ్యులు ఒక కమిటీ టీంగా ఏర్పాటు చేసి వారితోపాటు గ్రీన్ అంబాసిడర్. గ్రామంలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసి పరిశుభ్రం చేయడం జరుగుతుందని అలాగే ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారు . 21న ఉదయం 6 నుండి 9 గంటల వరకు టీములుగా విడిపోయి వీధివీధిలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ ఎంపీటీవో శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరరాజు., డిప్యూటిక్ ఎంపీటీవో శశికళ. సర్పంచులు పందు అనురాధ. రామలక్ష్మమ్మ. తలారి అరుణ, నాగలక్ష్మమ్మ, నిట్టూరు, కవలపాడు సర్పంచులు, కార్యదర్శిలు మహేశ్వర్ రెడ్డి, రాజు. ఆయా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


సర్పంచులు కారదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీడీవో వీరరాజు డిప్యూటీ ఎంపీటీవో శశికళ

# ఘనంగా రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవం

**తాడిపత్రి, నవంబర్ 18:**
రాయలసీమ ప్రాంత ప్రజలకు రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవ శుభాకాంక్షలను రాయలసీమ ఉద్యమ నేత తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక యల్లనూర్ రోడ్డులోని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ కార్యాలయంలో మంగళవారం రాయలసీమ ఉద్యమనేత తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జై రాయలసీమ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా 97వ రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవం సందర్భంగా రాయలసీమ ఉద్యమ నాయకులు తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ 1800 శతాబ్దం తర్వాత అనేక యుద్ధాలతో చిన్నాభిన్నమైన ఈ ప్రాంతం నైజాం నవాబుల ఏలుబడిలో నుండి, సైనిక సహాయం చేసిన బ్రిటిష్ వారికి బాకి పడగా, నేటి మన రాయలసీమ ప్రాంతాన్ని అంతటిని బ్రిటిష్ వారికి నవాబు దత్తతు ఇవ్వడం వలన అప్పటి నుండి 1928వరకు "సీడెడ్" మండలాల పేరుతో అవమానకరమైన పద్దతిలో మన ప్రాంతాన్ని పిలిపించునేవారని, ఇది భరించలేని మన పెద్దలు నంద్యాలలో జరిగిన సమావేశంలో మన ప్రాంతానికి ఆత్మగౌరవం నిలబడాలని 1928 నవంబరు 18 ఉదయం జరిగిన ప్రథమ దత్తమండల (సీడెడ్) సమావేశంలో అనంతపురం కాలేజీ అధ్యాపకుడు చిలుకూరి నారాయణరావు ఈ ప్రాంతానికి రాయలసీమ అనే పేరు మరింత గౌరవప్రదమని ప్రతిపాదించారు.
1928 సెప్టెంబర్ 8న ఆయన రచించిన దత్త గేయంలో ఈ నేల దత్త కాదు, మహత్తమమైన సీమయని వర్ణించారు. చరిత్రలో రాయలసీమ అనే పదం మొదటగా మట్ల అనంత భూపాలుడి ఆస్థానంలోని అభిషిక్తరాఘవీయం కావ్యంలో కనిపించినట్లు తెలియజేశారన్నారు. సీమ వాసులు ఏకగ్రీవంగా ఆమోదించడంతో ప్రాంతానికి శాశ్వతంగా రాయలసీమ అనే పేరు ఏర్పడిందన్నారు. ఈ పేరు ప్రచారంలోకి రావడానికి పప్పూరు రామచార్యులు తన పత్రిక శ్రీ సాధన ద్వారా టాగ్లైన్ వాయిస్ ఆఫ్ ద రాయలసీమగా ప్రధాన పాత్ర పోషించారన్నారు. రాయలసీమ హక్కుల కోసం, నీళ్లు ప్రత్యేక నిధులు నియామకలకై పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఉద్యమకారులు బాస్కర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఖాధర్, ఇబ్రహీం, రామాంజనేయులు, నాగరాజు, సూర్యప్రతాప్ రెడ్డి, బాబ్జీ నాయుడు, నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న రాయలసీమ ఉద్యమ నేతలు

# రోడ్డుపై పారుతున్న మురికి నీరు

### విద్యార్థుల పాట్లు.. ఫీట్లు ..

**యాడికి, నవంబర్ 18 :**
పిన్నేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యతో రోడ్డుపై మురికి నీరు నిలిచింది. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు బురదలో నడిచి వెళ్లడం తప్పనిసరిగా మారింది. దీంతో వారు ఇబ్బంది పడుతున్నారని దేవరాజు తెలిపారు . కాలువలకు మరమ్మతులు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇదే దారిలో ప్రతిరోజు ప్రభుత్వ పాఠశాల, ఆర్టీటీ స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు మురికి నీటిని దాటుకుంటూ వెళ్తున్నారు. ఏమాత్రం అడుగులు తడబడినా మురికిలో పడిపోవడం ఖాయం. అలాగే కాలనీ ఎస్సీలందరూ నీటి కోసం ఆర్డిటి స్కూల్ దగ్గరికి వెళుతున్న దారి ఇదే. ఈ మురుగులో దోమలు , విషపురుగులు ఉంటున్నాయని, అవి కుట్టి మలేరియా డెంగు లాంటి రోగాలు వ్యాపిస్తున్నాయన్నారు. పంచాయితీ అధికారులు స్పందించి మురికి నీరు తొలగించాలని దేవరాజ్ , కాలనీవాసులు కోరారు.


పిన్నేపల్లిలో ఎస్సీ కాలనీలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు


పిన్నేపల్లిలో ఎస్సీ కాలనీలో రోడ్డుపై మురికి నీటిలో విద్యార్థుల తప్పని తిప్పలు

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి. నవంబర్ 18 :**
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మంగళవారం చిట్టెం రెడ్డి పెద్ద రంగారెడ్డి 2వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన భార్య లక్ష్మీదేవి, కుమారుడు చిట్టి బాల్‌రెడ్డి, కోడలు నాగేశ్వరమ్మ, మనవళ్లు మహేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కుటుంబమంతా కలిసి నిరాశ్రయులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చిట్టెం రంగారెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, ఆకుల రాజారెడ్డి, బసిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, బయపరెడ్డి, చిట్టెంబంధు మిత్రులు పాల్గొన్నారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలో ఉన్నవారు వారికి ధన్యవాదాలు తెలిపారు.


అగాపే ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం


అగాపే ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

# జనసంద్రమైన పంపనూరు ఆలయం

### పోటెత్తిన భక్తులు..

**ఆత్మకూరు, నవంబర్ 18:**
ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దర్శనం కోసం కార్తీకమాసం చివరి మంగళవారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా కార్తీకదీపంలతో నిండిపోయింది. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేశారు. స్వామి వారికి మహా నైవేద్యం సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు. ఆ సమయంలో హారతి దర్శనం కోసం భక్తులు ఎగబడ్డారు. ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత యాగమంటపంలో దోష నివారణ పూజలు హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ బాబు, వారి సిబ్బంది సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి
ప్రత్యేక అలంకరణలో శ్రీ మంజునాథ స్వామి


పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళ హారతి సమయంలో క్యూలో నిలుచున్న భక్తులు.
పంపనూరుకి తరలివస్తున్న భక్తులు

# నేడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

### మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్..

**ఆత్మకూరు, నవంబర్ 18:**
మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో బుధవారం



మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి నిధుల విడుదల చేస్తారని మండల వ్యవసాయ అధికారి పివి జ్యోతి కుమార్ తెలిపారు. ఆత్మకూరు మండలానికి 7281 మంది రైతులకు గాను రు.3.64 కోట్లు, పిఎం కిసాన్ సంబంధించిన 7074 మంది రైతులకు గాను రు.1.41 కోట్ల నిధులు రైతు ఖాతాలోకి జమ చేస్తారన్నారు. దీనికి సంబంధించిన కార్యక్రమాన్ని ప్రతి రైతుసేవా కేంద్రాల సిబ్బంది రైతులకు రైతుసేవ కేంద్రంలో ఉండే టీవీల ద్వారా లైవ్ స్ట్రీమింగ్ చేస్తారు. మండలంలోని రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


గృహ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

# లబ్దిదారులకు గృహ మంజూరు పత్రాలు పంపిణీ

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..

**తాడిపత్రి, నవంబర్ 18:**
స్థానిక నందలపాడులోని ప్రగతి పాఠశాలలో మంగళవారం గృహ మంజూరు పత్రాలను శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పంపిణీ చేశారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం క్రింద 32, 33, 34 వార్డుల యందు లబ్ధిదారులుగా ఎంపికైన వారికి గృహ మంజూరు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికీ గృహాలు నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని, రాబోవు రోజుల్లో పేద ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, హౌసింగ్ ఏఈ రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు పాల్గొన్నారు.


# నేడు అన్నదాత సుఖీభవ. పీఎం కిసాన్ నిధులు విడుదల

### వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా..

**యాడికి, నవంబర్ 18 :**
మండలంలోని రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో బుధవారం



జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. అర్హులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తారన్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు తాడిపత్రి సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో నియోజకవర్గం కార్యక్రమం నిర్వహించనున్నారన్నారు. రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు .యాడికి మండలంలో అన్నదాత సుఖీభవ తరపున 7022 రైతులకు 3 కోట్ల 51 లక్షలు, పీఎం కిసాన్ తరపున 6877 రైతులకు కోటి 38 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు.


చంద్రమౌలేశ్వరునికి కుంకుమతో అభిషేకం చేస్తున్న పండితులు

# శ్రీ శృంగేరి శంకరమఠంలో శత రుద్రీయం

**అనంతపురం కల్చరల్, నవంబర్ 18:**
కార్తీకమాసాన్ని పురస్కరించుకొని శారదా నగర్‌లోని శ్రీ శృంగేరి శంకరమఠంలో వేద పండితులచే శత రుద్రీయం నిర్వహించారు. ప్రతి రుద్రానికి వివిధ పంచామృత అభిషేకాలతో, భస్మాభిషేకం, బిల్వల తో అభిషేకాలను నిర్వహించారు. భక్తులు స్వామికి కార్తీక దీపోత్సవాలతో నిరాజనం పలుకుతూ కీర్తనలను ఆలపించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ బ్రాంచ్ హెడ్ సత్య ప్రసాద్ మేనేజర్ మోహన్ రావు, పండితులు రామకృష్ణ, సోమశేఖర్, విద్యాధర శాస్త్రి, అమర్నాథ్ శాస్త్రి, ల తోపాటు పదిమంది పండితులు రుద్రం ను పట్టించారు



వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్న గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి

## విద్యార్థులకు వ్యాచరచన పోటీలు

**బత్తలపల్లి, నవంబర్ 18:** పుస్తక పఠనం గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసే లక్ష్యంతో జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ను ఘనంగా నిర్వహించారు. మంగళవారం బత్తలపల్లిలోని విద్యాధరి హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు చిత్రలేఖనం పోటీలను గ్రంధాలయ అధికారిణి రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంధాలయాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలన్నారు. పుస్తకాలు మన జీవితాలను మార్చే శక్తిని కలిగి ఉన్నాయని, విద్యార్థులు నిత్యం గ్రంధాలయాన్ని సందర్శించి అందులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానం పెంచుకోవాలన్నారు. పలువురు విద్యార్థినీలు పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిని రాజేశ్వరి,ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు,విద్యార్థినీలు పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్న గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి

## గృహ పథకం లబ్ధిదారుల ఇంటి స్థలం పరిశీలన

**అగళి, నవంబర్ 18:** మండల పరిధిలోని హళ్ళికెర పంచాయతీ ముత్తేపల్లి గ్రామం నందు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారుల ఇంటి స్థలం గుర్తించడం కోసం ఎన్టీఆర్ గృహ పథకానికి ఆన్లైన్ చేసుకున్న లబ్ధిదారుల స్థలాల వద్దకు మంగళవారం స్థానిక నాయకులతో పాటు సచివాలయం సిబ్బంది వెళ్లి జిపిఎస్ చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు యూనిట్ ఇన్చార్జ్ గురునాథ్,హళ్ళికెర తిప్పేస్వామి,గౌస్ పీర్, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ కొల్లాపురి మహాలక్ష్మికి కార్తీక మాస ప్రత్యేక పూజలు

**అగళి, నవంబర్ 18:** మండలం పరిధిలోని రామాపురం గ్రామ ప్రజలు మంగళవారం శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.కార్తీకమాసం చివరి మంగళవారం సందర్భంగా రామాపురంలో గల ఇందిరమ్మ కాలనీలో శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారిని పూలతో అలంకరించి ప్రత్యేకంగా మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక మాస ప్రత్యేక పూజలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ



ప్రసాదాన్ని స్వీకరిస్తున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు

# బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి

### పిల్లల కోసం కాకుండా పిల్లలతో కలిసి జీవించండి.. చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప..

**రోళ్ల, నవంబర్ 18 :** బాల్యవివాహాలు నివారించడాపిరి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పిల్లల కోసం కాకుండా పిల్లలతో కలిసి జీవించండని చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప అన్నారు. మంగళవారం బాలల హక్కుల వారోత్సవాలు, దత్తత మాసంను పురస్కరించుకుని ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల ఆదేశాలను అనుసరించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం సత్యసాయి జిల్లా పుట్టపర్తి సిబ్బంది, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్కొండప్ప ఆధ్వర్యంలో మడకశిర ఐసిడిఎస్ మడకశిర చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో రోళ్ల, అగళి మండలాల అంగన్వాడీ కార్యకర్తలకు కొత్తపాళ్యం గ్రామం శ్రీవేంకటేశ్వర దేవాలయం కళామందిరంలో సమావేశం నిర్వహించారు. ముందుగా హెూట్టేబెట్టా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, సిబ్బందితో కలిసి బాలల హక్కులు, పరిరక్షణ, లైంగిక వేధింపుల నుండి బాలలకు రక్షణ, సాంకేతిక మాధ్యమాల ద్వారా పిల్లలపై జరుగుతున్న దోపిడి నిర్మూలన అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు పది అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నివారణ, బడి మానేసిన చిన్నారులను తిరిగి పాఠశాలలో చేర్పించడంలో అందరి బాధ్యత కీలకమని తెలియజేసారు. ఈసందర్భంగా చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన అంగన్వాడీ సిబ్బందికి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్డిటి మడకశిర రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, ఏరియా టీమ్ లీడర్ ఓబులేషు, హెూట్టే బెట్ట సచివాలయ సిబ్బంది, వీఆర్వో హరిత, ఏఎన్ఎం, కొత్తపాళ్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రెడ్డి, స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, బాలల సంరక్షణ విభాగం సిబ్బంది, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి, కౌన్సిలర్ శివలత, సోషల్ వెల్ఫేర్ వనజాక్షి పాల్గొన్నారు.



ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కో ఆర్డినేటర్ కొండప్ప, సీడీపీఓ నాగమల్లేశ్వరి

## సైబర్ నేరస్తుడి చేతిలో మోసపోయిన వ్యక్తి

### రూ. 50 వేలు కాజేసిన నేరగాళ్లు ..

**రొళ్ల, నవంబర్ 18 :** ఎంతో అప్రమత్తంగా ఉన్నా ప్రజలు సైబర్ నేరగాళ్ల మోసపూరిత మాటలకు మోసపోతున్నా సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. మండల కేంద్రంలోని ఓ వ్యక్తి నుంచి రూ.50 వేలు రూపాయలను సైబర్ నేరస్తుడు ఆదామ్ రియజ్ షేక్ కాజేసిన సంఘటన సోమవారం జరిగింది. మహారాష్ట్రనికి చెందిన సైబర్ నేరస్తుడు ఆదామ్ రియజ్ షేక్ తన ఫోన్ 7396056453 నెంబర్ నుంచి రోళ్లలోని వ్యక్తి కి ఫోన్ చేసి తాను కానిస్టేబుల్ని అని చెప్పి, ఎఎస్ఐ కుమార్తెకు ప్రమాదం జరిగిందని, ఆసుపత్రిలో వైద్యాచికిత్స కోసం 50 వేలు రూపాయలు ఫోన్ పే ద్వారా అమౌంట్ పంపించాలని, తన వద్ద క్యాష్ ఉంది స్టేషన్కి వచ్చి కలెక్ట్ చేసుకోమని చెప్పడంతో నిజమని నమ్మి సదరు వ్యక్తి అతను చెప్పిన ఫోన్ నెంబర్ కు 50 వేలు రూపాయలు పంపినట్లు తెలిసింది.వెంటనే మహారాష్ట్రలోని ఓ ఏటీఎంలో రూ.24,600 డ్రా చేసుకున్నాడు. వెంటనే బాధితుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సైబర్ క్రైమ్ అధికారులకు సమాచారం ఇచ్చి మిగిలిన రూ.25,400 నగదును లాక్ చేయించినట్లు ఎ ఎస్ ఐ ఇదయతుల్లా తెలిపారు.. సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరస్థులు వివిధ కోణాల్లో ప్రజల నుంచి డబ్బులు కాజెస్తున్నారని లింకులు నొక్కడం కాని అనుమానిత ఫోన్ నెంబర్ల నుంచి కాల్స్ వస్తే జాగ్రత్త పడాలన్నారు. అనంతపురం నగరంలో సైతం ఇదేవిధంగా ఇద్దరు వ్యక్తుల నుంచి 70 వేల రూపాయలు చొప్పున కాజేసినట్లు తెలిసింది.



డబ్బులు కాజేసిన సైబర్ నేరస్తుడు

## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై రెడ్బుక్ అమలు

### వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్ రెడ్డి అరెస్టు అక్రమం.. వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చల్లా మహేష్..

..

**బత్తలపల్లి, నవంబర్ 18 :** ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై రెడ్ బుక్ అమలు పరాకాష్టే వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్ రెడ్డి అక్రమ అరెస్టు అని,కూటమి ప్రభుత్వం వైఖరిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన విభాగం కార్యదర్శి చెల్లా మహేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తాడిపత్రి పోలీసులు వెంకట్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో అరెస్టు చేయడాన్ని చల్లా మహేష్ తీవ్రంగా తప్పుబట్టారు.వైసిపి తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ,టీవీ డిబేట్లలో ప్రజల గొంతుకను వినిపిస్తున్న వెంకట్ రెడ్డి గొంతు నొక్కే కుట్రలో భాగమే ఈ అరెస్టు అని విమర్శించారు.ఇలాంటి అప్రజాస్వామిక సాంప్రదాయాలకు కూటమి ప్రభుత్వం తెరతీస్తోందని, భవిష్యత్తులో దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ అరెస్టులకు వైఎస్సార్సీపీ శ్రేణులు భయ పడబోవని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వైఫల్యాలు లేకుండా పాలన సాగించాలని డిమాండ్ చేశారు.?కక్షపూరిత అరెస్టుల కోసం పోలీసులను వినియోగించడం సరికాదని,ఈ సాంప్రదాయం భవిష్యత్తులో కూటమి ప్రభుత్వానికే పునరావృతం అవుతుందని,పదవులు శాశ్వతం కావు అనే సత్యాన్ని గ్రహించాలని చల్లా మహేష్ హెచ్చరించారు.



## అయోధ్యకు సైకిల్ యాత్ర

### శ్రీరాముని దర్శనం కోసం గంటాపురం యువకుడు శ్రీనివాసులు సుదీర్ఘ ప్రయాణం ..

**బత్తలపల్లి, నవంబర్ 18:** భక్తిభావాన్ని చాటుతూ, అయోధ్యలోని శ్రీరాముని దర్శనం కోసం మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన యువకుడు జాంపుల శ్రీనివాసులు సహసోపేతమైన సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టారు. వేలాది కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణించి, రామ జన్మభూమి చేరుకోవాలని తన సంకల్పాన్ని మంగళవారం శ్రీనివాసులు తన ప్రయాణాన్ని స్వగ్రామమైన ఘంటాపురంలో ప్రారంభించారు. ఇటీవల కోట్లాది రూపాయలతో ఆధునికంగా నిర్మించిన రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయం ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు ఆయనకు వీడ్కోలు పలికి,యాత్రను లాంఛనంగా ప్రారంభించారు.

అయోధ్యకు సైకిల్పై బయలుదేరిన శ్రీనివాసులు భక్తి భావం, దృఢ సంకల్పం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. యాత్రను విజయవంతం చేయడానికి భక్తులు, దాతలు ముందుకు వచ్చి, ఆయనకు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని గంటాపురం గ్రామవాసులు, రామాలయ ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.



అయోధ్య శ్రీరాముని దర్శనం కోసం సైకిల్యాత్ర ప్రారంభించిన శ్రీనివాసులు

## నేడు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

### మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు..





**అమరాపురం, నవంబర్ 18:** కూటమి ప్రభుత్వం నేతృత్వంలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల. సందర్భంగా గుడిబండ మండలం దేవరహట్టి గ్రామం వద్ద చిత్రశేఖర్ తోటలో జరుగు రైతు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతారని అమరాపురం మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు. పేర్కొన్నారు. రైతు ఖాతాలో రూ. 7 వేలు జమ చేయనున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రం వాటా క్రింద రూ,. 5 వేలు, కేంద్రం వాటా క్రింద రూ. 2 వేలు జమ చేస్తారన్నారు. ఈ సమావేశంలో మడకశిర నియోజకవర్గంలో ఉండే రైతులు టిడిపి నాయకులు అందరూ తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మండల్ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు కోరారు.

## దేవరహట్టికి నేడు ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి రాక

### మండల కన్వీనర్ లక్ష్మి నరసప్ప..

**గుడిబండ, నవంబర్ 18:** మండల పరిధిలోని దేవరహట్టి గ్రామంలో బుధవారం జరుగు రైతుల సమావేశానికి ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర తెదేపా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి రానున్నట్లు. మండల తెదేపా కన్వీనర్ లక్ష్మి నరసప్ప, సింగల్ విండో అధ్యక్షుడు మద్దన్నకుంటప్ప, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి డి శ్రీనాథ్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జి లు బాలేపల్లి రాజు, చిత్రశేఖర్ లు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు 5 వేల రూపాయలు, పి ఎం కిసాన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో రైతుల సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ వస్తున్నారని మండలంలో ని రైతులు, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ఘనంగా సహకార సంఘం 72వ వారోత్సవాలు

### జెండా ఆవిష్కరణ.. అధ్యక్షులు గణేష్..

**అమరాపురం, నవంబర్ 18:** అమరాపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం ఉదయం 72వ వారోత్సవాల సందర్భంగా ముఖ్య అతిథులుగా సింగల్ విండో అధ్యక్షులు గణేష్ ఆధ్వర్యంలో స్థానిక నాయకుల మధ్యన జెండాని ఆవిష్కరించారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన రైతు రుణాలు మరియు రైతుకు కావలసిన విత్తనాలు టార్పాలిన్లు ట్రాక్టర్లను కూడా లోన్ల ద్వారా ఇవ్వడం జరుగుతుందని, రైతులకు ప్రజలకు ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షులు గణేష్ తెలిపారు.. ఈ కార్యక్రమానికి , సి. ఓ మంజునాథ్, గురుమూర్తి, స్థానిక కూటమి నాయకులు, మాజీ జెడ్పీటీసీ నరసింహమూర్తి, మాజీ మండల్ కన్వీనర్ శివ రుద్రప్ప, సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్, వాల్మీకి నాయకుడు మంజునాథ్, గురు సిద్ధప్ప కో కన్వీనర్ చెన్నప్ప మాజీ ఎంపీటీసీ చంద్రప్ప హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, వలస మాజీ సర్పంచ్, చంద్రశేఖర్ గౌడ్, పంచాయతీ కన్వీనర్లు బి.ఎస్. నాగరాజు, నిరంజన్, ఏంజేరప్ప మాజీ సర్పంచ్ చంద్రప్ప మాజీ డీలర్ హాలుకూరు శ్రీనివాస్ డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, కాచికుంట చిక్కె గౌడ్, కెంకర్ శివన్న, చిట్టనడు కు మాలింగప్ప, వీరకేతప్ప, మంజునాథ్ కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



జండా ఎగురవేస్తున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, పాల్గొన్న కూటమి నాయకులు



నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహిస్తున్న మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప . మాట్లాడుతున్న ద వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్

# కష్టకాలంలో కార్యకర్తలకు అండగా టిడిపీ

### ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా.. పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్..

**ధర్మవరం(ముదిగుబ్బ) నవంబర్ 18 :** కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిడిచేది టిడిపి అని మరోసారి స్పష్టమయ్యింది. ముదిగుబ్బ మండలం మలకవేముల గ్రామానికి చెందిన టీడీపీ నిబద్ధ కార్యకర్త బండి రూపేంద్ర 6 మాసాల క్రితం రాత్రివేళ మేడ పైనుండి కిందికి దిగుతూ క్రిందపడి మృతి చెందాడు. తల్లిదండ్రులు తీవ్ర విషాదంలోకి వెళ్లారు. అయితే ఆయనకు టీడీపీ సభ్యత్వం ఉండటం వలన పార్టీ అమలు చేస్తోన్న బీమా పథకం కింద ఆయన కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఈ బీమా పత్రాన్ని గురువారం ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీల ఎంపిక జరిగిన కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులను పిలిపించి స్వయంగా అందజేశారు. రూపేంద్ర మరణం తెలుసుకున్న వెంటనే కుటుంబాన్ని పరామర్శించడానికి శ్రీరామ్ వారి ఇంటికి వెళ్లి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన "మీరు ఒంటరిగా లేరు. మీ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. ఇది మా బాధ్యత, మా కర్తవ్యం అంటూ భరోసా ఇచ్చారు.

**బీమా పథకం వల్ల ఆర్థిక భరోసా ..**

టిడిపిలో సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు కేవలం చిన్న మొత్తంలో చెల్లించిన ఫీజుతో ఈ పెద్ద మొత్తంలో బీమా లభిస్తుండటం, కార్యకర్తల భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తుందని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ అన్నారు. కుటుంబ సభ్యులు కూడా ఈ బీమా ద్వారా తమకు కొంతైనా ఆర్థిక భరోసా కలిగిందని భావోద్వేగంతో తెలిపారు. "మా జీవితంలో ఏం జరుగుతుందో తెలియని ఈ సమయంలో పార్టీ మా కోసం నిలబడింది. మాకు ఈ సహాయం ఎంతో పెద్ద అండ" అని రూపేంద్ర తండ్రి మల్లికార్జున కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... "టిడిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల కోసం ఎంతో మానవీయమైన ఆలోచన చేశారు. ఆయన ఆలోచనతోనే ఇలాంటి బీమా పథకం రూపుదిద్దుకుంది. ఏ కార్యకర్త ఏ పరిస్థితిలో ఎదురయ్యే సమస్యను ఎలా తీరుస్తామో అనేది లోకేష్ దృష్టిలో ఎప్పుడూ ఉంటుంది. అందుకే నేడు వందలాది కుటుంబాలను, ఇలాంటి ప్రమాదాల సమయంలో, ఈ బీమా ద్వారా ఆదుకుంటున్నాయి." అని తెలిపారు. పరిటాల శ్రీరామ్ ఈ సందర్భంగా కార్యకర్తల పట్ల పార్టీ ప్రేమను వివరించారు. "పార్టీ ఎదుగుదలకు ప్రాణం పెట్టి పనిచేసేది కార్యకర్త, అలాంటి కార్యకర్తల కోసం కష్టకాలంలో పార్టీ ముందుకు రావడం చాలా సహజం. ఒక్క కార్యకర్త కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు, సభ్యత్వం ఒక చిన్న సాయంగా మాత్రమే కాదు కొన్ని కుటుంబాలకు పునరుద్ధరణకు మూలాధారంగా మారుతోంది అని పేర్కొన్నారు. "ఇంతటి మానవీయత, కార్యకర్తల పట్ల ఇంత శ్రద్ధ, వ్యవస్థీకృత పథకం ఇతర పార్టీల్లో ఎక్కడా లేదని టిడిపీ పనిచేసే విధానం, తమ కార్యకర్తలను కాపాడే విధానం అన్ని పార్టీలకు ఆదర్శం .అని పలువురు గ్రామ స్థాయి నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. "మీ కుటుంబం కష్టాల్లోపడకుండా చూసుకోవడం మా బాధ్యత. ఏదైనా సందేహం ఉన్నా, సమస్య ఉన్నా ఎప్పుడైనా నన్ను సంప్రదించండి" అని శ్రీరామ్ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు ప్రభాకర్, తుమ్మల మనోహర్, నరసింహా యాదవ్, సూర్య శేకరరాజు, కొనసాని చంద్ర, నాయుడు, రమేష్, నారాయణస్వామి పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

# జూనియర్ లైన్‌మ్యాన్‌పై దాడి

**పోలీసు స్టేషన్‌లో విద్యుత్ శాఖ ఏఈ ఫిర్యాదు..**

**పెద్దకడబూరు, నవంబర్ 18 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో విధి నిర్వహణలో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీధి దీపాలు బిగిస్తున్న జూనియర్ లైన్ మ్యాన్ రసూల్ పై అదే గ్రామానికి చెందిన పూజారి రఘు దాడి చేసినట్లు విద్యుత్ శాఖ ఏఈ నారాయణ స్వామి బాధితునితో కలిసి మంగళవారం పెద్దకడబూరు పోలీసు స్టేషన్ లో ఏఎస్ఐ శివరాములుకు ఫిర్యాదు చేశారు. హనుమాపురం గ్రామ సచివాలయంలో పని చేస్తున్న జూనియర్ లైన్ మ్యాన్ నబిరసూల్ గ్రామ సర్పంచ్ పూజారి ఇందిరమ్మ ఆదేశాల మేరకు గ్రామంలో వీధి దీపాలు వేస్తున్నారని ఏఈ నారాయణ స్వామి తెలిపారు. అయితే సాయంత్రం 3.20 గంటలు కావడంతో భోజనానికి వెళ్లాలని జూనియర్ లైన్ మ్యాన్ నబిరసూల్ పని ముగించాడని, పూజారి రఘు తన ఇంటి వద్ద వీధిలైట్ వేయాలని ఘర్షణకు దిగాడన్నారు. భోజనం చేసిన తర్వాత వేస్తామని చెప్పినా వినకుండా జూనియర్ లైన్ మ్యాన్ నబిరసూల్ ను నానాదుర్భాలాడుతూ పిడిగుద్దులతో దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్కడున్న గ్రామస్థులు సర్ధిచెప్పి తమ జూనియర్ లైన్ మ్యాన్ నబిరసూల్ ను పంపారని, విధి నిర్వహణలో ఉన్న తమ ఉద్యోగిపై దాడి చేయడం సరికాదని, తక్షణమే బోయ పూజారి రఘుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఈ నారాయణ స్వామి ఏఎస్ఐని కోరారు. విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ శివరాములు ఏఈకి హామీ ఇచ్చారు. ఏఈ వెంబడి విద్యుత్ శాఖ లైన్ ఇన్ స్పెక్టర్ అబ్దుల్ రవూఫ్, లైన్ మ్యాన్లు రమేష్ బాబు, నాగశేషు, జూనియర్ లైన్ మ్యాన్లు వీరేష్, కోడిగుడ్ల బొగ్గుల సురేష్, మంచోది అంజినయ్య, నజీర్, బేగారి మునెప్ప తదితరులు ఉన్నారు.



దాడికి గురైన జూనియర్ లైన్ మ్యాన్ నబిరసూల్



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న విద్యుత్ శాఖ ఏఈ నారాయణ స్వామి

# మొక్కజొన్న సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి

**కల్లుకుంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ..**
**మండల వ్యవసాయ అధికారిణి సుచరిత ..**

**పెద్దకడబూరు, నవంబర్ 18 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో వరి, మొక్కజొన్న పంటలో మంగళవారం మండల వ్యవసాయ అధికారిణి సుచరిత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. కత్తెర పురుగు మొక్కజొన్న పంటపై దాడి చేసి అపారమైన నష్టం కలిగిస్తుందని, ఇది లద్దిపురుగు జాతికి చెందిందని తెలిపారు. ముదురు పసుపురంగు ముత్యాల్లాంటి గుడ్లు సముదాయం ఆకు అడుగు భాగంలో మరియు కాండంపై పడుతుందని తెలిపారు. దీని నివారణకు పురుగు గుడ్లు పెట్టుటకు ఆకర్షించే నేపియర్ గడ్డిని మొక్కజొన్న చుట్టూ 4 వరుసలలో వేసుకొని గుడ్లు సముదాయాన్ని నాశనం చేయాలి. రైతులు విత్తనం విత్తిన వారం రోజులకు ఎకరాకు 4 లింగాకర్షణ బుట్టలు అమర్చి, పురుగు ఉధృతిని ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. వేపనూనె 5 మిల్లీలీటర్లు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేస్తే తొలిదశలో తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చునని తెలిపారు. 31 - 60 రోజులలోపు మొక్కజొన్న పైరులో 6 -10 శాతం పురుగు ఆశించిన మొక్కలు గమనించిన వెంటనే రసాయన మందులతో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పురుగు తీవ్రత ఎక్కువైనప్పుడు విషపు ఎరను సాయంత్రం వేళల్లో ప్రయోగించాలన్నారు. విషపు ఎర తయారీకి 10 కిలోల తవుడు, 2 కిలోల బెల్లం కలిపి రాత్రంతా పులియబెట్టి ఉదయం వేళ 100 గ్రాముల థయోడికార్బ్ మందును కలిపి ఉండలుగా చేసి మొవ్వులో వేయాలని సూచించారు. అలాగే 65 రోజుల పైబడిన పంటలో పురుగు వలన ఆర్థిక నష్ట పరిమితి తక్కువని, పురుగు మందులు పెద్దగా పనిచేయవని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నజ్రిన్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పవన్, రవీంద్ర, అధిక రైతులు పాల్గొన్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో సుచరిత




మొక్కజొన్న పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం. మొక్కజొన్న పంటకు శోకిన తెగుళ్లు



# నేడు కౌతాళంలో అన్నదాత సుఖీభవ చెక్కుల పంపిణీ

**కౌతాళం, నవంబర్ 18:**
కౌతాళం మండలం కేంద్రంలో బుధవారం అన్నదాత సుఖీభవ చెక్కులు పంపిణీ చేయనున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలోని మంత్రాలయం, కోసిగి, కౌతాళం, పెద్దకడుబురు మండలాల్లో రైతులకు అందించబడబోయే అన్నదాత సుఖీభవ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం కౌతాళం మండల కేంద్రంలో సొసైటీ నందునిర్వహించనున్నట్లు వ్యవసాయ అధికారి శేషాద్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి హాజరవుతారన్నారు. మంత్రాలయం మండలంలో 8,301 మంది రైతులకు 5.55 కోట్లు అందించనున్నారు. కోసిగి మండలంలో 9,578 మంది రైతులకు 6.30 కోట్లు, కౌతాళం మండలంలో 14,451 మంది రైతులకు 9.23 కోట్లు, పెద్దకడబూరు మండలంలో 9,662 మంది రైతులకు 6.54 కోట్లు అందించనున్నారు. మొత్తం41,992 మంది రైతులకు గాను 27.616 కోట్లు అందించనున్నారు. నియోజకవర్గంలోని రైతులు, ప్రభుత్వ అధికారి గణం, కూటమి ప్రజాప్రతినిధులు మధ్యాహ్నం 1.00 గంటకు కౌతాళం కేంద్రంలో జరిగే ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు



వినతిపత్రం అందిస్తున్న నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు

# కలుగొట్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు**

**ఎమ్మిగనూరు, నవంబర్ 18:**
కలుగొట్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కలుగొట్ల గ్రామంలో సచివాలయ భవనం, బోరు మరమ్మతులు, పాఠశాలకు వెళ్లే దారిలో పారిశుద్ధ్యం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి యేసు రాజు ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వార మాట్లాడుతూ మరమ్మతులు చేయక పోవడంతో బోరు నిరుపయోగంగా మారిందన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ కాలనీ ప్రజలు, పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడుతున్న నీటి బోరు సంవత్సరం నుండి పనిచేయడం లేదన్నారు. బోరుకు మరమ్మతు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కలుగొట్లలో సచివాలయం భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేసి సేవలు కొనసాగించాలని కోరారు. గ్రామంలో పాఠశాలకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ముళ్ళకంపలు ఉండటంవల్ల నిత్యం విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి చాలా అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులు చొరవ తీసుకుని ముళ్లకంపలను తొలగించాలని, రోడ్డుకు ఇరువైపులా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు వెళ్లే దారి ముళ్ళకంపలతో అపరిశుభ్రంగా ఉండటం అధికారులు చూసి చూడనట్లు గా వ్యవహరిస్తుండటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర %వీ్రూా% మండల కార్యదర్శి యేసురాజు, నాయకులు నాగులాపురం రాజు, విజయ్ మరియు సుమాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బోధన నాణ్యతను మెరుగుపరచాలి


**పెద్దకడబూరు, నవంబర్ 18 :**
పాఠశాలల్లో బోధన నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి - 2 రామ్మూర్తి పరిశీలకులకు సూచించారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రిఫ్రెషర్స్ ట్రైనింగ్ ఫర్ టీచ్ టూల్ పై పరిశీలకులకు రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమంను మండల విద్యాధికారి రామ్మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పాఠశాలల్లో బోధన నాణ్యతను పరిశీలించి, మెరుగుపరచడానికి ఈ టూల్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. శిక్షణా తరగతుల్లో పరిశీలకులు అన్ని విషయాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలకు వెళ్లి బోధన నాణ్యతను పరిశీలించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ విజయకుమారి, రాజ్యలక్ష్మి, పరిశీలకులు చంద్రపాలు, వీరేష్, ఆజమ్ పఠాన్, లక్ష్మన్న, నబిసాహేబ్, కృష్ణాచారి, తిరుమలేష్, సునీత, ఉమాదేవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో - 2 రామమూర్తి

# ఎరిగేరి పులిగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న వై సీతారాం రెడ్డి

**కౌతాళం, నవంబర్ 18:**
కార్తీక మాసం సందర్భంగా ఎరిగేరి గ్రామంలో వెలసిన శ్రీ పులి గట్టు ఆంజనేయ స్వామి, ఎరిగేరి గ్రామంలో నూతన శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయాన్ని టీటీడీ బోర్డు మాజీ సభ్యులు వై సీతాంనించారు. స్వామి వారి ప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఏరిగేరి నీలకంఠ రెడ్డి, సర్పంచ్ గోవిందు , వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు



ఎరిగేరి గ్రామంలో నూతన బసవన్న గుడి దర్శించుకున్న వై సీతారాం రెడ్డి. విశ్వనాద్ రెడ్డి



శ్రీ పులి గట్టు ఆంజనేయ స్వామి దర్శించుకున్న వై సీతారాం రెడ్డి

# రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**రైతు సంఘం నాయకులు..**

**పెద్దకడబూరు, నవంబర్ 18 :**
ఆదోనిలో జరుగుతున్న పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనానికి మంగళవారం పెద్దకడబూరు నుంచి రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ మాట్లాడుతూ రాష్ట్రంలో అరకొర పంటలు పండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీనికి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, పెట్టుబడి చేతికి రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. అధిక వర్షాల వల్ల పత్తి పంట నాశనం అయిందని, పత్తి అమ్మకానికి మార్కెట్ వెళితే పత్తి తడిసిందని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అప్పులు చేసి ఎకరానికి 80 వేలు పెట్టుబడులు పెట్టారన్నారు. పెట్టిన పెట్టుబడులు చేతికి రాక, గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అన్నారు. ఇదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం రైతులకు పత్తి క్వింటాళ్లకు 12వేలు గిట్టుబాటు ధర కల్పించాలని, రెండు పంటలకు సాగునీరు ఇవ్వాలని, పెండింగ్ లో ప్రాజెక్టులు పూర్తి చెయ్యాలని డిమాండ్లతో రాష్ట్ర రైతు సమ్మేళనం జరుగుతుందన్నారు. కావున రైతులందరూ ఈ సమ్మేళనంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, నాయకులు నాగరాజు, షేక్ హజరత్, సయ్యద్ వలీభాష, మహబూబ్, దూద్ పీరా, షేక్ అలీ భాష, ఇస్మాయిల్, బాబు, తలారి బాబు, రెక్కల గిడ్డయ్య, బిత్తర బాబు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి వీరేష్

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**మత్తు పదార్థాలపై విద్యార్థుల అవగాహన..**
**ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి..**

**కోసిగి, నవంబర్ 18:**
విద్యార్థులు మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలని, బాగా చదువుకొని భవిష్యత్ ను బంగారు భవిష్యత్తు గా తీర్చిదిద్దుకోవాలని కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి సూచించారు.మన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన నిషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాఎక్సైజ్ అధికారులు ఆదేశాల మేరకు మంగళవారం నాడు కోసిగిలోని బాలుర హై స్కూల్లో విద్యార్థులకు మత్తు పదార్థాల పై అవగాహన కల్పిస్తూ ,చిత్రలేఖనం,పాటలు కవితలు రాయడం, పఠించడం పోటీలు నిర్వహించి నట్లు భార్గవరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు పై కూడా అవగాహన కల్పించి చివరిగా వారితో ప్రతిజ్ఞ చేయించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఇందులో ఇంచార్జి హెచ్ ఎం నరసిములు, ఉపాధ్యాయులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన దృశ్యం

# మద్యం మత్తులో మామను హత్య చేసిన అల్లుడు

**కోసిగి, నవంబర్18 :**
బిడ్డను ఇచ్చిన మామ, అల్లుడి చెడు ప్రవర్తన గురించి మందలించంతో కోపోద్రేకుడైన అల్లుడు మామను మద్యం మత్తులో గొంతు నులిమి హత్య చేసిన సంఘటన కోసిగి మండలం దుద్ది గ్రామంలో సోమవారం నాడు అర్ధరాత్రి చోటుచేసుకుంది. కోసిగి సిఐ మంజునాథ్ తెలిపిన వివరాల మేరకు కోసిగి మండలం దుద్ది గ్రామానికి చెందిన క్రింది గోవిందయ్యకు తిప్పమ్మ అనే మహిళతో వివాహమై వారికి ఇద్దరు కొడుకులు ముగ్గురు కుమార్తెలు సంతానం ఉన్నారు.ఇందులో పెద్ద కూతురైనా వీరేశమ్మను మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన కొలిమి నరసింహులు కు ఇచ్చి వివాహం చేసారు. కానీ మద్యం త్రాగడానానికి అలవాటుపడ్డ సదరు నరసింహులు మద్యం సేవించినప్పుడు విచక్షణ కోల్పోయి దురుసుగా ప్రవర్తించేవాడని ఆయన తెలిపారు. కాగా ఈ నెల 15 వ తేదీన గోవిందయ్య తన కుటుంబ సభ్యులు మరియు అల్లుడైనా నరసింహులుతో కలిసి మండల పరిధిలోని కొల్మాన్ పేట గ్రామానికి బంధువుల పెళ్ళికి వెళ్లి , గోవిందయ్య వివాహం అనంతరం 16 వ తేదీన ఒక్కడే దుద్ది గ్రామంలోని తన ఇంటికి వచ్చాడు. తర్వాత మరుసటి రోజు అనగా 17 వ తేదీన సాయంత్రం సమయంలో అల్లుడైనా నరసింహులు కూడా దుద్ది గ్రామానికి వచ్చాడు. తర్వాత ఇద్దరు బాగా మద్యం సేవించిన తర్వాత అల్లుడు నరసింహులు తన మామ అయిన గోవిందయ్యతో నేను పెళ్లి దగ్గర ఉన్న నా భార్య వద్దకు వెళ్తున్నని చెప్పడం జరిగిందన్నారు. అదే సమయంలో మామ అయిన గోవిందయ్య నరసింహులుతో నీ భార్య దగ్గరికే పోతావో, లేక ఇంకా వేరేవాళ్ళ దగ్గరికి పడుకోవడానికి పోతావో ,నీకు మా కూతురు ను ఇచ్చినప్పట్టి నుండి మాకు మా కూతురుకు మనశాంతి లేకుండా పోయిందని, బందువుల దగ్గర కూడా మర్యాద లేకుండా పోయిందని తిట్టి నరసింహులు చెంప మీద కొట్టగా, అంతట నరసింహులు కోపముతో నన్నే ఈ విదంగా అవమానకరంగా తిట్టి కొడతావా అంటూ మంచం మీద కూర్చున్న గోవిందయ్యను మంచం మీదకు తోసి, ఎదపై కూర్చొని గొంతు నలిమి హత్య చెయ్యడం జరిగినదని తెలిపారు.. ఈ సంఘటన గురించి మృతుని భార్య తిప్పమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తమై మృతదేహాన్ని ఆదోని ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు కోసిగి సర్కిల్ సిఐ మంజునాథ్ తెలిపారు.




అల్లుడు చేతిలో హత్యకు గురైన మామ గోవిందయ్య



హత్య స్థలాన్ని పరిశీలించిన సిఐ మంజునాథ్, పోలీసులు

# ఆదోనిని జిల్లా కోసం చేపట్టిన నిరాహారదీక్షలకు న్యాయవాదుల మద్దతు

**ఆదోని నవంబర్ 18:**
ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించి పెద్దహరివాణమును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహారదీక్ష చేస్తున్న మండల సాధన కమిటీకి ఆదోని, ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ల న్యాయవాదులు ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వైఆర్ మల్లికార్జున, గిరిధర్, ఆదోని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జీవన్ సింగ్, స్పోర్ట్స్ సెక్రటరీ విష్ణు, లైబ్రెరియన్ మస్తాన్, అంజనప్ప, లక్ష్మీనారాయణ, రాజారత్నం, రజనీ, మనోజ్, ఆసీఫ్, ఈరన్న, గురురాజరావు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



దీక్షలకు మద్దతు తెలుపుతున్న న్యాయవాదులు

# జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్స్/హాల్ టికెట్లు విడుదల

**ఎమ్మిగనూరు , నవంబర్ 18 :**
ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో 2026-27 వ విద్యా సంవత్సరం 6వ తరగతిలో ప్రవేశానికి, జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష డిసెంబర్ 13న నిర్వహించనున్నట్లు నవోదయ ప్రిన్సిపాల్ ఇ. పద్మావతి తెలిపారు రిజిస్ట్రేషన్ నెంబర్, పాస్ వర్డ్‌గా పుట్టిన తేదీ ని ఉపయోగించుకొని అభ్యర్థులందరూ అడ్మిట్ కార్డులను/హాల్ టికెట్లు వెబ్-సైట్ నుండి రేపటినుండి డౌన్‌లోడ్ చేసుకోవలని జవహర్ నవోదయ విద్యాలయ బనవాసి ప్రిన్సిపాల్ శ్రీమతి ఈ .పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ సందేహాల నివృతి కోసం 085212-29454 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.





ఏనుగుల దాడులతో ధ్వంసమైన వరి పంట

# ఏనుగులతో పంటల నష్టం

## భయాందోళనతో రైతులు

**రామకుప్పం, నవంబర్ 18:**
మండలంలోని ననియాల గ్రామా అటవీ శివార్లలో రెండు రోజులుగా జంట ఏనుగులు పంట పొలాల పై పడి రైతులకు అపార నష్టం కలిగిస్తున్నాయి. సోమవారం రాత్రి కోదండ, కామరాజు నాయక్ , రఘునాయక్, సామి నాయక్ ,శంకర నాయక్ లకు చెందిన వరి, దశరథ నాయక్ కు చెందిన రాగి పంటలను తిన్నంత తిని తొక్కి నాశనం చేయడమే కాక డ్రిప్ పరికరాలు కూడా చిందరవందర చేశాయి. రెండు రోజులుగా ననియాల, ననియాల తాండ గ్రామ సమీపంలో ఏనుగులు సంచరించడంతో స్థానిక రైతులు భయాందోళనకు గురవుతున్నారు. పగలంతా అటవీ ప్రాంతంలో, చీకటి పడితే జనావాసంలోని పంట పొలాల వైపు యదేచ్ఛగా ఏనుగులు సంచరిస్తున్నాయి. ఫారెస్ట్ అధికారులు టపాకాయలు, బాణాసంచా పేల్చి అడవి ప్రాంతంలోకి మళ్లించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా గతంలో చేపట్టిన కందకాలు సోలార్ కంచె మరమ్మతులు చేసి ఏనుగుల నిరోధానికి పరిష్కారం చూపాలని, తమకు నష్టమైన పంట అంచనా వేసి పరిహారం ఇవ్వాలని రైతుల కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవి రెడ్డి

# ఈ పంట నమోదు తప్పనిసరి

**రామకుప్పం, నవంబర్ 18:**
రైతులు సాగు చేస్తున్న పంటలను రైతు సేవా కేంద్రాల్లో ఈ పంట నమోదు చేసుకోవాలని టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బందార్లపల్లి సచివాలయంలో రైతులతో సమావేశం అయ్యారు. ఈ పంట నమోదు వల్ల నష్టపరిహారం, వడ్డీ లేని రుణాలు, బీమా, పంట ఉత్పత్తుల కొనుగోలుకు వీలుంటుందన్నారు. రైతు సేవ కేంద్ర సిబ్బంది రైతుల ఈ పంట నమోదును వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ రమేష్ రెడ్డి, రంగారెడ్డి, మురళీమోహన్, గిరి, బాలసుబ్రమణ్యం, మోహన్ బాబు ,మధు తదితరులు పాల్గొన్నారు.

# బెంబేలెత్తించిన కొండచిలువ

**రామకుప్పం, నవంబర్ 18:**
మండలంలోని గాంధీ నగర్ గ్రామ శివారులో కొండచిలువ ప్రత్యక్షమై రైతులను బెంబేలెత్తించింది. మంగళవారం అటవీ ప్రాంతం నుంచి గ్రామంలోని వరి గడ్డి వామిలో చిక్కుకు పోయింది. స్థానికులు గమనించి కొండచిలోను చాకచక్యంగా పట్టుకొని సమీప అటవీ లోతట్టు ప్రాంతంలో వదిలేశారు.



అడవీ ప్రాంతంలోకి వదిలిన కొండ చిలువ

# విజయవాడలో మావోయిస్టులు

## పోలీసులు అదుపులో 27 మంది మావోలు..

**విజయవాడ, నవంబర్ 18:**
మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ విజయవాడలో మావోయిస్టుల కలకలం రేగింది. కానూరు కొత్త మావోయిస్టుఆటోనగర్‌లో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాలు, జిల్లా పోలీసుల తనిఖీలు కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి ఆటోనగర్‌లో ఒక భవనాన్ని మావోయిస్టులు షెల్టర్ జోన్‌గా మార్చుకున్నట్లు సమాచారంతో సోదాలు నిర్వహించారు. మొత్తం 27 మంది మావోయిస్టులు ఇక్కడ ఉన్నట్లు సమాచారం అందింది. భారీగా ఆయుధాలను కూడా డంప్ చేసినట్లు గుర్తించారు. మొత్తం 27 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో అక్టోపస్, గ్రే హౌండ్స్ బలగాలు.. మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.
వీరిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నట్టు సమాచారం. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో దొరికిన డైరీలో వీరి సమాచారం లభించింది. దాని ఆధారంగానే పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. వీరందరికీ ఓ మహిళ షెల్టర్ ఇస్తున్నట్లు తెలిసింది.
వీరందరినీ అదుపులోకి తీసుకుని రహస్య ప్రదేశానికి తరలించినట్టు సమాచారం. కాగా.. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కూంబింగ్ చేస్తున్న నేపథ్యంలో మావోయిస్టులు అడవులను వదిలి నగరంలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది.

# ప్రమాదకరంగా మారిన కంపచెట్లు

## వాహనదారుల ఇబ్బందులు..

**దువ్వూరు, నవంబర్ 18:**
మండలంలోని గోరిస్వామి దర్గా నుంచి రామ్ సాయి నగర్ – నీలాపురం, రామ్ సాయి నగర్ నుంచి మూడిండ్లపల్లె , చిన్న బాకరాపురం గ్రామం వరకు, నీలాపురం నుంచి దాసరి పల్లె గ్రామం వరకు, నీలాపురం నుంచి బాలాయపల్లె వరకు, బాలాయపల్లి నుంచి మదిరేపల్లె వరకు, గుడిపాడు నుంచి చిన్నసింగపల్లె గ్రామం వరకు, రామాపురం నుంచి చల్లబసాయపల్లె గ్రామం వరకు, ఇలా గ్రామీణ ప్రాంతాలలో ఒక ఊరు నుంచి మరొక ఊరికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి అల్లుకుపోయాయి. నిత్యం ఈ ప్రధాన రహదారిలో ప్రజలు వాహనాలలో ప్రయాణిస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ ఎదురుగా ఏ వాహనం కనపడకుండా ఉండటంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అల్లుకుపోయిన కంపచెట్లు ,పిచ్చి మొక్కలు కారణమవుతున్నాయి. ఇంకా మలుపుల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పల్లె ప్రజలందరూ నిత్యం ఇదే రహదారి మీదనే ప్రయాణిస్తున్నారు. తారు రోడ్డు పైకి ఇరువైపులా ఉన్న కంపచెట్లు, అలాగే



రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్లు

వివిధ రకాల చెట్లు రోడ్లపైకి అల్లుకపోడంతో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయని వాహనదారులు భయపడుతు వాహనాలు నడిపేవారు తెలియచేస్తూన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉ న్న కంపచెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## జోనల్ మలేరియా అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్..

**ముద్దనూరు, నవంబర్ 18:**
ప్రాథమిక వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని జోనల్ మలేరియా అధికారి నిర్మల్ అలెగ్జాండర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయన సిబ్బందితో



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జోనల్ మలేరియా అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జోనల్ మలేరియా అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్

మాట్లాడుతూ ఫ్రైడే,డ్రైడే, వెక్టర్ ,కంట్రోల్, హైజిన్ అప్ అప్లోడ్ తప్పకుండ చేయాలన్నారు. అంతకుముందుగా ఓపీలు మందుల నిల్వలు గురించి ఆరోగ్య కేంద్రం డాక్టర్ కరిష్మాను అడిగి తెలుసుకున్నారు అనంతరంవైద్య సిబ్బంది కి సీసనల్ వ్యాధుల పట్ల తగు సూచనలు ఇచ్చారు. అలాగే హాస్పిటల్ నందు డెలివరీ రూమ్, వాక్సిన్ రూమ్, వార్డు పరిశీలించారు ఈ కార్యక్రమం లో సి ఎచ్ వో వై ప్రసాద్ యాదవ్ ఆరోగ్య విస్తరణ అధికారి, యం శ్రీనివాస్ రెడ్డి నిత్యపూజయ్య, సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య జోనల్ సిబ్బంది హాస్పిటల్ సిబ్బంది జగదీష్ రామారావు, జయమ్మ, పాల్గొన్నారు

# నేడు రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీ భవ, పియం కిసాన్ పథకం నిధులు జమ

## మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి..

**ముద్దనూరు, నవంబర్ 18:**
రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం నిధులు బుధవారం జమ కానున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రబాబు నాయుడు. గారు పీఎం కిసాన్ పథకం నిధులు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేయనున్నట్లు తెలిపారు.అన్నదాత సఖీ భవ పథకం కింద రెండవ విడత రూ. 5,000 చొప్పున, పియం కిసాన్ నిధులు 21 వ విడత నిధులు రూ. 2,000 చొప్పున, ఒక కుటుంబంలో ఒక్కరి చొప్పున ఒక్కొక్క రైతుకు రూ.7, 000 చొప్పున రైతుల ఖాతాల్లో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి , ప్రధాన మంత్రి గారు సమావేశం అనంతరం డిబిటి పద్ధతిలో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది అన్నారు. మండలం లో అన్నదాత సుఖీ భవ పథకం క్రింద 5748 మంది రైతులకు 2.87 కోట్లు, అలాగే పి.యం. కిసాన్ పథకం క్రింద 5748 మంది రైతులకు 1.14 కోట్లు రైతులకు లబ్ది చేకూరుతుంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా





పని చేస్తోంది అన్నారు. మండలంలోని ఆయా రైతు సేవా కేంద్రాల్లో రేపు జరిగే కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతులు వీక్షించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలి అన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో జమ్మలమడుగు ఆర్ డి ఓ, కార్యాలయంలోని సభాభవనంలో గౌరవ శాసన సభ్యులు శ్రీ.సి.ఆదినారాయణ రెడ్డి, సమక్షంలో అన్నదాత సుఖీ భవ మరియు పియం కిసాన్ నిధుల విడుదల కు సంబంధించిన మెగా చెక్ ను రైతు సోదరులకు అందిస్తారని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 1 గంటకు జరిగే సమావేశంలో మండల ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం ను విజయ వంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి కోరారు.


# ఆధ్యాత్మిక చింతనతో సంతోషకర జీవనం

## వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి మహెూత్సవం .. మార్మోగిన అయ్యప్ప స్వాముల శరణ ఘోష .. సుడా చైర్మన్ కొరికాన.రవికుమార్, భవాని దంపతుల పూజలు..

**హిరమండలం, నవంబర్ 18:**
ఆద్యాత్మిక చింతనతో సంతోషకరమైన జీవనం సాగించడానికి దోహదపడుతుందని సుడా చైర్మన్ కొరికాన.రవికుమార్, జనసేన నాయకురాలు కొరికాన.భవాని తెలిపారు. మంగళవారం హిరమండలంలోని న్యూ బ్యారేజి జంక్షన్ వద్ద అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహెూత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు.సుడా చైర్మన్ కొరికాన.రవికుమార్, భవాని దంపతులు సహకారంతో కేరళ అయ్యప్పస్వామి గుడి అర్చకులు, గురుస్వాములు ఎం.ఎస్.రేజికుమార్ నంబూద్రి ఆద్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు.కొరికాన రవికుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు.అయ్యప్ప స్వాములు నగర సంకీర్తన చేపట్టారు.గ^రుస్వామి రేజి కుమార్ అభిషేకం, గణపతి పూజ పుష్పార్చన మంత్ర పూజ చేసి,శాస్త్రోక్తంగా, సాంప్రదాయ పద్ధతిలో 18 మెట్లు ఏర్పాటు చేశారు.అయ్యప్ప స్వాముల చే భక్తి శ్రద్ధలతో పడి పూజలు చేశారు. సామూహికంగా అయ్యప్ప స్వాముల భక్తి భావాలు తో కూడిన భజన గీతాలాపనాలు,శరణ ఘోష్ తో మార్మోగిపోయింది.స్వాములు, భవానీ లు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.భారీ సెట్టింగ్, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాల ప్రజలకు పడిపూజ కనువిందు చేసి ఆద్యాత్మిక భావాలు కలిగించాయి.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న సుడా చైర్మన్ రవికుమార్, భవాని దంపతులు



అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహిస్తున్న అర్చకులు

# కుష్టువ్యాధికి భయపడాల్సిన అవసరం లేదు

## ప్రథమదశలోనే నివారించవచ్చు.. వైద్యాధికారి రాజేష్ కుమార్..

**బద్వేల్, నవంబర్ 18:**
కుష్టువ్యాధికిభయపడవలసిన అవసరం లేదని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. మండలంలోని గాండ్ల తిమ్మాయ పల్లెలో మంగళవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం, లార్వా, ఫీవర్ ,ఇంటింటి సర్వే జరిగింది. ప్రతి ఇంటిని దర్శించి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు, లార్వాను పూర్తిగా నివారించడం, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వైద్య సిబ్బంది వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, రాగి మచ్చలు కలిగి స్పర్శ లేకుండా ఉన్నట్లయితే కుష్టి వ్యాధి అన్నారు. మచ్చలు స్పర్శ ఉన్నట్లయితే భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ సర్వే ఈనెల 17వ తేదీన ప్రారంభమైందని, 30వ తేదీతో ముగుస్తుంది అన్నారు. మచ్చలపై ప్రతి ఇంటిని దర్శించి ,వివరాలను ఇంటిపై రాయడం జరుగుతుందన్నారు. మండలంలో జ్వరాలు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో ప్రతి ఇంటిని సిబ్బంది సర్వే చేయునట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎంలు వాణి, మహాలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.



కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

# మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన

## ట్రైనీ ఎస్సై జగదీశ్వర్ రెడ్డి.. ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య..

**దువ్వూరు, నవంబర్ 18:**
సమాజంలో మహిళలపై, స్త్రీలు, విద్యార్థుల పైన జరిగే నేరాల పైన దువ్వూరులోని కస్తూరిబా గాంధీ గురుకుపాఠశాలలో విద్యార్థులకు ట్రైనీ ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అలాంటివి జరిగేటప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, వనిత హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100, స్థానిక పోలీస్ వారికి తెలపాలన్నారు. పిల్లల రక్షణ కోసం చట్టపరమైన ఫోక్సో చట్టం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరి పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

# కోటి సంతకాల పుస్తకాలు ఎమ్మెల్యేకు అందజేత

## వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి..

**అట్లూరు, నవంబర్ 18:**
అట్లూరు మండలంలోని 12 గ్రామపంచాయతీ లకు సంబంధించిన కోటి సంతకాల సేకరణ పుస్తకాలను అట్లూరు మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ముడమాల ప్రభాకర్ రెడ్డి, బద్వేల్ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా సుధ కు మంగళవారం అందజేయడం . అనంతరం బద్వేలు మున్సిపాలిటి సంబంధించిన కోటి సంతకాల సేకరణకు సంబంధించిన పుస్తకాలు ఎమ్మెల్యే సుధ కి బద్వేల్ మండల నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి పొన్నపోలు బ్రహ్మానంద రెడ్డి, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి బద్వేలు మండల పార్టీ అధ్యక్షులు మల్లేశ్వర రెడ్డి, మునిసిపాలిటీ వైస్ ఛైర్మన్ గోపాలస్వామి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, ఏరియా కన్వీనర్ సత్యనారాయణ, టీ. సునీల్ జిల్లా బీసీ వింగ్ కార్యదర్శి ఆలా చెంచయ్య, 14వ వార్డు ఇంచార్జి మౌలాలి, గోపవరం మండల కన్వీనర్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డా సుధ కు కోటి సంతకాలు పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు

**అట్లూరు, నవంబర్ 18:**
బద్వేల్ –కడప ప్రధాన రహదారి మండలంలోని కుంభగిరి క్రాస్ రోడ్డులో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని మంగళవారం ఉదయం ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కి మూల నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా అర్చకులు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి అర్చకులు ఆలయ మర్యాదలతో మంచూరు సూర్యనారాయణ రెడ్డికి స్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ జెసిబి స్సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని ఆనంద వృద్ధాశ్రమం వసతి గృహం లో నీ వృద్ధులకు పంచలు, చీరలు పంపిణీ చేశారు.



శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.

### ప్రజా సమస్యల పరిష్కారమే

# ప్రభుత్వం తొలి ప్రాధాన్యత

## నెల్లూరు క్యాంకార్యాలయంలో ప్రజా విజ్ఞప్తులు స్వీకరణ.. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి..

**ఆత్మకూరు, నవంబర్ 18:**
ప్రజా విజ్ఞప్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత, బాధ్యతగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారాంత ప్రజా అభ్యర్ధనల స్వీకరణ కార్యక్రమం పి జి ఆర్ ఎస్. నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలను మంత్రి స్వయంగా స్వీకరించి, వారికి సంబంధించిన సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, బాధ్యతాయుతమైన పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా అభ్యర్ధనల పరిష్కార పద్ధతి మా పరిపాలనకు మూలస్తంభమని, ప్రతి వినతిని అధికారులు అత్యంత గౌరవంగా, బాధ్యతగా తీసుకుని పరిష్కరించేలా, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిజమైన లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వ్యక్తపరచిన ప్రతి సమస్యకు న్యాయం జరిగే వరకు తగిన చర్యలు తీసుకుంటామని కూడా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు.



నవచండీ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

# ముగిసిన నవచండీ యాగ మహోత్సవాలు

## బంగారమ్మ తల్లి అమ్మవారికి భక్తులు పూజలు ..

**ఎల్ఎన్ పేట, నవంబర్ 18:**
కార్తీక పర్వదినం సందర్భంగా లక్ష్మీనర్సుపేట గ్రామంలో వంశధార నదీ తీరాన వెలిసిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బంగారమ్మ తల్లి గ్రామ దేవత అమ్మవారి గుడి ఆవరణలో మూడు రోజులు పాటు అంగరంగా వైభవంగా నిర్వహించిన నవచండీ సహిత రాజ శ్యామలా యాగ మహోత్సవాలు మంగళవారం ముగిసాయి.గ్రామానికి చెందిన వైశ్యరాజు.చంద్రశేఖరరాజు, వైశ్యరాజు.పాండురంగనాధరాజు,శ్రీనివాసరాజు సౌజన్యంతో వేదమూర్తులైన బ్రహ్మశ్రీ గోపినంబాళ.లక్ష్మణాచార్యులు ఆద్వర్యంలో లక్ష్మీ నర్సు పేట గ్రామ పురోహితులు నాగవరపు క్రిష్ణ శర్మ పర్యవేక్షణలో వనమాలి రామకృష్ణ శర్మ, బ్రహ్మశ్రీ జాడ.సతీష్ శర్మ, బ్రహ్మశ్రీ గోపి నాంబాళ శరత్ చంద్రాచార్యులు నేతృత్వంలో వేదపండితుల చే పూజ కార్యక్రమాలు నిర్వహించారు.సామూహికం గా మహిళలు కుంకుమ పూజలు చేశారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పూజలు వీక్షించేందుకు గ్రామంలోని పలు కూడళ్లలో మైక్ సెట్లు ఏర్పాటు చేశారు.యాగ నిర్వహణ ప్రాంతం భారీ సెట్టింగులు,విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.భారీ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అన్న ప్రసాదం స్వీకరించారు.యాగ మహోత్సవం విజయ వంతానికి సహకరించిన ప్రజలకు నిర్వాహకులు చంద్రశేఖర రాజు, పాండు రంగనాధ రాజు ధన్యవాదాలు తెలియజేశారు .



నవచండీ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

# శ్రీశైలంలో మంగళవారం పూజలు

**శ్రీశైలం, నవంబర్ 18:**
శ్రీశైలం మహా క్షేత్రంలో లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ దేవస్థానం వారు మంగళహారం ఉదయం ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యస్వామి, నందీశ్వరునికి, సాయంకాలం బయలు వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . సుబ్రహ్మణ్య స్వామికి ప్రతి మంగళవారం, కృత్తికా నక్షత్రం షష్టి తిధి రోజుల్లో నందీశ్వరునికి ప్రతి మంగళవారం, త్రయోదశి రోజున క్షేత్రపాలకుడైన బయలు వీరభద్ర స్వామికి ప్రతి మంగళవారం, అమావాస్య రోజు దేవస్థానం వారే లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక దేవతామూర్తులకు ఇష్టమైన తిధి వారపూజలను నిర్వహిస్తున్నారు. ఆయారోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం వలన క్షేత్ర అభివృద్ధితో పాటు క్షేత్రానికి వచ్చే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని నమ్మకం. ఈ విశేష కార్యక్రమంలో ఆలయ అర్చక వేద పండితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



నందీశ్వరుడు, సుబ్రహ్మణ్యస్వామి, పూజలు చేస్తున్న అర్చక స్వాములు

# కావలి కాలువకు సోమశిల జలాలు విడుదల

## సంగం వద్ద సోమశిల జలాల విడుదల. రైతాంగంలో వెల్లివిరిసిన ఆనందం .. రెండవకారు పంటకు నీరు.. ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి..

**సంగం, నవంబర్ 18:**
కావలి కాలువకు సోమశిల జలాలను విడుదల చేశారు. రెండవ ఫేస్‌లో రబీ పంటలకు నీటిని అందించేందుకు చేపట్టిన బృహత్తర కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావలి శాసనసభ్యులు. దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి , సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరితో కలిసి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు ప్రభుత్వం అహర్నిశలు



గంగాభవానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి



రెగ్యులేటర్ వద్ద పూజలు నిర్వహిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి

శ్రమిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా పడి అన్ని ప్రాజెక్టులు, చెరువులలో పుష్కలంగా నీరు నిండిపోయి నిండుకుండలను తలపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పుష్కల వర్షాల వరదతో ఎన్నడూ లేని విధంగా రెండవ కారు పంటకు నీరు విడుదల చేయడం రైతులకు ఎంతో ఆశాజనకమని, ఇది వ్యవసాయ రంగానికి పునర్జీవం నింపే నిర్ణయమని తెలిపారు.
అలాగే, రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాలను కూడా ఆయన వివరించారు. రేపు రెండో విడతగా రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు ఖాతాలో 5,000 రూపాయలు జమ చేయనున్నదని, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా అదనంగా 2,000 రూపాయలు రైతులకు చేరనున్నాయని పేర్కొన్నారు. ఈ రెండు పథకాల మద్దతుతో రైతుల భుజాలపై ఉన్న ఆర్థికభారం కొంతవరకు తగ్గి, పంట సాగు మరింత సులభమవుతుందని అన్నారు. అదేవిధంగా జల్ జీవన్ మిషన్ ద్వారా సోమశిల జలాలను ఉదయగిరి నియోజక వర్గంలోని ప్రతి ఒక్క ఇంటికి త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

**సంగం, నవంబర్ 18:**
1.25 లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల చేసినట్లు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. సంగం వద్ద కావలి కాలువ ఆయకట్టు రైతాంగానికి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ లాంఛనంగా సాగునీరు విడుదల చేశానేజ ఈ సందర్భంగా కావలి నియోజకవర్గం శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాలవ ఆయకట్టు కింద 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. 20 రోజుల ముందే నారుమళ్ల కోసం సాగునీరు అందించేందుకు రైతుల కోరిక మేరకు సాగునీరును విడుదల చేస్తున్నామని అన్నారు. ఉదయగిరి కావలి నియోజకవర్గం సంబంధించి 20050 మండలాలకు సంబంధించిన రైతాంగం వ్యవసాయం సాగు చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు కావలి కాలంకు సంబంధించి ఇంకా మరమూర్తులు కొన్ని చోట్ల చేయాల్సి ఉన్నదని వాటికి వచ్చినటువంటి నిధులన్నీ కూడా ఇంకా 80000 రూపాయలు నిధులు మిగిలి ఉన్నాయని సందర్భంగా తెలిపారు మిగిలిన పనులకు సంబంధించి ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేసేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పకృతి కూడా పులకించి వర్షాలు ఎక్కువగా పడుతుండడంతో చెరువులు గుంటలు, బావులు నిండి ఉండలాగా నీరు సమృద్ధిగా ఉంటున్నాయని ఆయన అన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. యువ నాయకుడు నారా లోకేష్ బాబు సహకారంతో రైతులకు సంబంధించి అభివృద్ధి పనులు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. సాగునీరు విడుదల చేసిన అనంతరం రైతుల తరపున స్థానిక ప్రజల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి. ఉప ముఖ్యమంత్రి గుణదల పవన్ కుమార్ కి. యువ నాయకులు నారా లోకేష్ బాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు ఆయన తెలియపరిచారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గత ప్రభుత్వంలో ఏ పనులు కాకుండా నిలిపివేశారు ప్రస్తుతం ఈ పాలనలో అధికారం వచ్చిన అనంతరం వాటిని మరలా పునరుద్ధరించి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం సాగినీటి సంఘాలకు



విలేకరులతో మాట్లాడుతున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

సంబంధించి ఎన్నికలు జరపకుండా అలాగే నిర్వీర్యం చేశారని ఆయన అన్నారు. ఓటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం ఆ సాధునీక సంఘాలను మళ్లీ ఏర్పాటు చేసి రైతులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా వారి ఆధ్వర్యంలో కొనసాగే విధంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రైతు పరంగా ఎలాంటి ఇబ్బందులు కలకూడదని ప్రతి రైతుకు యూరియా ఎకరాకు మూడు బస్తాల వంతున ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నదని. అదేవిధంగా చెరువులు వాగులు, వంకలలో సాగు చేసే రైతులు కూడా యూరియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు అపోకులకి బొద్దని ఎవరు చెప్పిన వినద్దని సాగునీటి సంఘాలకు సంబంధించి సొసైటీలలో యూరియా రైతులకు అందుబాటులో ఉంటుందని ఒక్క బస్తా యూరియా 270 వంతున విక్రయాలు సాగించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా అదేవిధంగా డీలర్ల వద్ద డిపోల వద్ద యూరియా బస్తా 300 రూపాయల లెక్కన విక్రయాలు సాగిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రెండో విడత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు లాంచనంగా బుధవారం విడుదల చేస్తారని ఈ సందర్భంగా కావలి నియోజకవర్గం లో 19వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు అవుతాయని వాటికి సంబంధించి 12 వేల కోట్ల రూపాయలు రైతులకు బ్యాంక్ ఖాతాల్లోకి జమ అవుతుందని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 5000 రూపాయలు కిసాన్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి 2000 రూపాయలు మొత్తం 7000 రూపాయలు రైతు బ్యాంకు ఖాతాకి నిధులు చేరతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి సోమశిల ఎస్సీ రమణారెడ్డి డిస్ట్రిబ్యూటరీ నీటి సంఘాల అధ్యక్షులు. ఉన్నారు. అదేవిధంగా సంఘం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాన శ్రీనివాసులు రెడ్డి సంఘం సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసు యాదవ్ టిడిపి సీనియర్ నాయకులు కర్ణాటక రవీంద్రారెడ్డి తలుపులు పాడు సాగినీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు ఏఎంసి డైరెక్టర్ కాల శ్రీనివాసులు మైనార్టీ అధ్యక్షులు పఠాన్ అయ్యాజ్ టిడిపి జనసేన నాయకుడు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



కాలవకు సాగునీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యేలు

# వైకాపా నాయకులకు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ పరామర్శ

**గంగవరం, నవంబర్ 18:**
అక్రమకేసులో రెండు నెలలపాటు జైలుశిక్ష అనుభవించి బెయిల్‌పై మంగళవారం విడుదలైన వైఎస్ఆర్ సీపీ నాయకులను పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేగౌడ మాట్లాడుతూ గంగవరం మండలంలోని గంద్రాజు పల్లి పంచాయతీ జంగాలపల్లి గ్రామంలో వినాయక చవితి పర్వదినం నాడు జరిగిన ఘర్షణలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను కొట్టి అన్యాయంగా వారిపైనే కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెట్టి అరెస్ట్ చేయించారన్నారు. టీడీపి రౌడీలు మహిళలపై దాడులు చేసినా వైయస్ఆర్ సీపీ సానుభూతి పరులనే నెపంతో వారు ఇచ్చిన ఫిర్యాదుని పోలీసులు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. అధికారం ఉందన్న అహంతో రెచ్చిపోతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్‌లో తప్పకుండా గుణపాఠం చెబుతాము. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో నారా లోకేష్ అరాచకశక్తులను ప్రోత్సహిస్తున్నారు. పోలీసులు అధికార పార్టీ నేతలకు జీహుజూర్ అంటుండడం వల్లే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. కాలం అన్నింటికీ తప్పకుండా సమాధానం చెబుతుందని, ఈ రోజు మీరు నాటే విత్తనమే భవిష్యత్‌లో మహా వృక్షమవుతుందన్న సంగతి మరచిపోవద్దని హితవు పలికారు.



బెయిల్‌పై విడుదలైన వైఎస్ఆర్ సీపీ నాయకులను సన్మానించిన దృశ్యం



బెయిల్‌పై విడుదలైన వైఎస్ఆర్ సీపీ నాయకులను పరామర్శిస్తున్న మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ



తాడిపత్రిలో కారుమూరును పరామర్శిస్తున్న వైకాపా నేతలు

# వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డికి బెయిల్

## తాడిపత్రికి కారుమూరు వెంకటరెడ్డి..

**అనంతపురం, నవంబర్ 18:**
వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. తాడిపత్రి ప్రభుత్వాస్పత్రిలో వైద్య చికిత్సల తర్వాత కారుమూరును పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డిని గుంతకల్లు డీఎస్పీ కార్యాలయం నుంచి తాడిపత్రికి పోలీసులు తరలించారు. తాడిపత్రి ప్రభుత్వాస్పత్రిలో కారుమూరుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రి వద్దకు చేరుకున్న వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, లీగల్ సెల్ నాయకులు హరినాథ్‌రెడ్డి, ఉమాపతి, రాజశేఖర్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కారుమంచిని పరామర్శించారు.



కారుమూరును పరామర్శిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

# న్యాయస్థానం తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు

## కారుమూరుకు బెయిల్‌పై అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, నవంబర్ 18:**
వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డికి బెయిల్ మంజూరు కావడంపై వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. న్యాయస్థానం తీర్పు కూటమి ప్రభుత్వానికి చెంప పెట్టు అన్నారు. ప్రశ్నిస్తున్నవాళ్లపై కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రయోగిస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే కారుమూరు వెంకటరెడ్డి మీద ప్రభుత్వం అక్రమ కేసు పెట్టిందన్నారు. టీటీడీ మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ అనుమానాస్పద స్థితిలో చనిపోతే ప్రాథమిక నివేదిక రాకుండానే, మృతదేహాన్ని పోస్టుమార్టంకి తరలించకుండానే టీడీపీ నాయకులే హత్య అని ప్రచారం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారిక సోషల్ మీడియాలోనూ విస్తృతంగా అది హత్య అని ప్రచారం చేశారు కానీ వారిపై పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయలేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కారుమూరు వెంకటరెడ్డిని అక్రమ అరెస్ట్ చేసిందని, అంతిమంగా న్యాయస్థానంలో తమకు న్యాయం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ లీగల్ టీం హరినాథరెడ్డి, ఉమాపతి, రాజశేఖర్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రభు తదితరులను అనంత వెంకటరామిరెడ్డి అభినందించారు.



కారుమూరును పరామర్శిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

# పుట్టపర్తిలో సీఎంకు ఘన స్వాగతం

**అనంతపురం, నవంబర్ 18:**
శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలలో పాల్గొనేందుకు పుట్టపర్తి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి పుట్టపర్తి విమానాశ్రయంలో అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఘనస్వాతం పలికారు. సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఘనస్వాతం పలికారు.



సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి


పుట్టపర్తికి తరలి వెళ్తున్న మున్సిపాలిటీ శానిటరీ సిబ్బంది

## పుట్టపర్తికి వెళ్లిన గుత్తి మున్సిపాలిటీ శానిటరీ సిబ్బంది

**గుత్తి, నవంబర్ 18:**
ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా , జన్మదిన మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు హాజరు కా నుండడంలో భాగంగా గుత్తి మునిసిపాలిటి నుండి కమీషనర్ బి.జబ్బార్ మియా, 10మంది వర్కర్లు, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా ఇద్దరు శానిటేషన్ సెక్రెటరీలు శానిటేషన్ మరియు ప్రజారోగ్య దృష్ట్యా ప్రత్యేక శానిటేషన్ విధులకు హాజరవుతున్నట్లు కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు.


చౌడేశ్వరి దేవి జ్యోతుల పూజా కార్యక్రమానికి వెళ్తున్న భక్తులు

## నేడు చౌడేశ్వరి దేవి జ్యోతుల మహోత్సవం

**యాడికి, నవంబర్ 18 :**
యాడికి మండల కేంద్రంలోని సొంత మార్కెట్లో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం బుధవారం తెల్లవారుజామున జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ నేపధ్యంలో మంగళవారం తొగట క్షత్రియుల ఆధ్వర్యంలో కలశంతో యాడికి పెద్దమ్మ తల్లి, సంత మార్కెట్లో వెలసిన చౌడేశ్వరి దేవికి తాంబూలం ఇవ్వడానికి బయలుదేరారు.


నూతనంగా ఎంపికైన కనేకల్ టిడిపి కన్వీనర్ ను సన్మానిస్తున్న బ్రహ్మసముద్రం టిడిపి కార్యకర్తలు

## కనేకల్ టిడిపి కన్వీనర్ వన్నారెడ్డికి సన్మానం

**కనేకల్ నవంబర్ 18:**
నూతనంగా కనేకల్ టిడిపి కన్వీనర్‌గా ఎన్నికైన ఎర్రగుంట వన్నారెడ్డి, కలేకుర్తి సుదర్శన్ ని మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులు బుధవారం హొండా షోరూమ్ లో సన్మానించారు. మండల అభివృద్ధికి వారిని కోరారు కార్యక్రమంలో అరికెర జలంధర్ రెడ్డి,రఘునాథరెడ్డి, లక్ష్మిరెడ్డి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## విషపు ద్రావణం తాగి 20 మేకలు, ఒక పొట్టేలు మృతి

***2 లక్షలకు పైగా నష్టమంటున్న బాధితుడు సంజీవులు..***

**బెళుగుప్ప, నవంబర్ 18:**
విషపు ద్రావణం తాగి 20 మేకలు, ఒక పొట్టేలు మృతి చెందిన సంఘటన బెళుగుప్ప మండలం పరిధిలోని వీరాంజనేయ కొట్టాల గ్రామ సమీపంలో నెలకొంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు వీరాంజనేయ కొట్టాలకు చెందిన సంజీవులు కు చెందిన 40 మేకలు పొట్టేలు ఉండడంతో, మంగళవారం వాటి మేపులో భాగంగా గ్రామ సమీపంలో ఓ తోటలో పంటకు పిచికారి చేయడానికి ఉపయోగించిన విషపు ద్రావణం ను మేకలు పొట్టేలు తాగడంతో సుమారు 20 మేకలు ఒక పొట్టేలు విషపు ద్రావణాన్ని తాగి మృతి చెందాయి. బాధిత యజమాని సంజీవులు సుమారు రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని వాపోయాడు.


విషపు ద్రావణం తాగి మృతి చెందిన మేకలు, ఒక పొట్టేలు


ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

# ఘనంగా ఊరుమారెమ్మ ఆలయంలో కార్తీక దీపోత్సవం

### శ్రీ మారెమ్మ,దేవమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు.. భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు..


ప్రత్యేక అలంకరణలో శ్రీ ఊరు మారెమ్మ దేవమ్మ

**బెళుగుప్ప, నవంబర్ 18:**
బెళుగుప్పలో కొలువైన శ్రీ మారెమ్మ దేవమ్మ ఆలయంలో కార్తీక మాసం చివరి మంగళవారం ను పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ అర్చకులు శ్రీ మారెమ్మ దేవమ్మ అమ్మవార్లకు పంచామృతాభిషేకం, ఆకు పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవార్లను దర్శించి, ఆలయంలో భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు..

## దుద్దేకుంటలో డాక్టర్ కార్తీక్ రెడ్డి అంత్యక్రియలు

**బెళుగుప్ప, నవంబర్ 18:**
పంపనూరు వద్ద హంద్రీనీవా కాలువలో గత ఆదివారం ఈతకు వెళ్లి మృతి చెందిన మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ రెడ్డి స్వగ్రామమైన బెళుగుప్ప మండలం దుద్దేకుంట లో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం డాక్టర్ కార్తీక్ రెడ్డి పార్థీవ దేహం దుద్దేకుంటకు తీసుకొని రాగా మండల తహసిల్దార్ అనిల్ కుమార్ పూలమాలలు వేసి నివాళి అర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బెళుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిగా డాక్టర్ కార్తీక్ రెడ్డి విధులు నిర్వహిస్తూ మంచి పేరు సంపాదించుకోవడంతో అంత్యక్రియల్లో వైద్య శాఖలోని వివిధ అధికారులు, బంధువులు, మిత్రులు, నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎంపీపీ పెద్దన్న, సర్పంచ్ రత్నమ్మ, టీడీపీ నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్య, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, మాజీ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, అధికారులు, వైద్య సిబ్బంది నివాళులు అర్పించారు.


డాక్టర్ కార్తీ కుమార్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న తహసీల్దార్ అనిల్ కుమార్,ఎంపీపీ పెద్దన్న,

# దళిత గిరిజనులపై దాడులు అరికట్టాలి

**గుత్తి, నవంబర్ 18:**
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గత కొంతకాలంగా దళిత గిరిజనులపై దాడులు జరుగుతున్నాయని వాటిని వెంటనే అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం దళిత గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ జన గణన లో కుల గణన చేపట్టాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను హరించే దుష్టశక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు లౌకిక శక్తులను కాపాడేందుకు మనమంతా నడుము కట్టాలి అదేవిధంగా మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయి గత స్థానిక సమస్త ఎన్నికల్లో బీసీల కేటాయించిన స్థానాలు దానాలు తగ్గించడం వల్ల వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను కోల్పోవడం జరిగింది తెలంగాణలో ప్రభుత్వ జనాభా లెక్కలకు అనుగుణంగా చేపట్టిన లెక్కల సందర్భంగా కులగలనా చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయి కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణన కులగనన చేపట్టి కులాలకు ప్రతిపాదించిన బీసీలకు స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి అధ్యక్షతనలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ మండల కార్యదర్శి జి రామదాస్ మండల సహాయ కార్యదర్శిలు నరసింహయ్య వెంకట్రాముడు పట్టణ సహాయ కార్యదర్శిలు నజీర్ మహమ్మదా ఏఐటిసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రజాక్ సూరి మమ్మద్ నగదాని రామంజి సీనియర్ నాయకులు పాల్గొన్నారు


డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో లక్ష దీపోత్సవం

**అనంతపురం కల్చరల్, నవంబర్ 18:**
అనంతపురం నగరంలోని 1వ రోడ్డులో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో కార్తీక మాసం లక్ష దీపోత్సవ కార్యక్రమం నయన మనోహరంగా సాగింది. డిఎస్పీ సతీసమేతంగా దీపోత్సవం వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిపాలకు మండలి అమిలినేని నరేంద్ర చౌదరి, కార్య నిర్వహణ అధికారి కే నాగేంద్రుడు, ఆలయ డైరెక్టర్లు పాల్గొన్నారు. శివ బాలయోగి ఆశ్రమంలో సాయంత్రం భక్తుల స్వహస్తాలతో పంచామృత అభిషేకాలను చేయించారు. సమస్త గ్రహ దోష నివారణార్థం అనంతేశ్వర స్వామి వారికి నవధాన్యములతో ప్రత్యేక అభిషేకం మరియు తైలాభిషేకం రజిత బిల్వపత్రము లతోను మరియు వివిధ రకాల పుష్పములతోనుస్వామి వారికి అర్చన, అష్టోత్తరము, తదుపరి మంగళ హారతి ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమం ఆలయ అధ్యక్షులు జూటూరు అరవింద్ , వైస్ ప్రెసిడెంట్ రత్నగిరి దేవరాజు, మల్లికార్జున, ప్రసాద్, చెన్నకేశవులు, భాను, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, నాగభూషణం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న డీస్పీ


శివ బాలయోగి ఆశ్రమంలో అభిషేకాలు చేస్తున్న భక్తులు



పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారి అఫ్జల్ బాష

## పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన సదస్సు

**కనేకల్ నవంబర్ 18:**
పచ్చదనం పరిశుభ్రతపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా డిపిఆర్సి రిసోర్స్ పర్సన్ అఫ్జల్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం పై ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో 18, 19, 21 తేదీ లలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై సర్పంచులకు, ఉపసర్పంచులకు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని గ్రామాల యందు పరిశుభ్రత మరియు పచ్చదనం కార్యక్రమం పై అందరూ శ్రద్ధపెట్టి గ్రామాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా చూడాలని అన్నారు. పరిసర ప్రాంతాలు ఆహ్లదకరంగా ఉండడంపట్ల చీడపీడలు రోగ నివారణ అరికట్టవచ్చున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయసింహారెడ్డి డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి సర్పంచులు ఉప సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

**కనేకలు, నవంబర్ 18:**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కణేకల్ గ్రంథాలయ అధికారి మల్లికార్జున అధ్వర్య లో స్థానిక జెడ్. పి. హెచ్. బాలికల పాఠశాల లో వ్యాసరచన, చిత్రాలేఖనం పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ రకమైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా వాళ్లలో పోటీతత్వం పెరుగుతుంది అని, బాల్యదశ నుండే ఇటువంటి పోటీలలో పాల్గొనేటట్టు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని తెలియజేసారు. అ డ్రాయింగ్ అనేది చేతి-కంటి సమన్వయం, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది అని తెలియజేసారు.అలాగే ఎలిమెంటరీ పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి. మల్లికార్జున, జెడ్పిహెచ్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు ఉపాధ్యాయులు రమేష్ , నాగమణి ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాథ్ ఉపాధ్యాయులు శ్రీకాంతం రెడ్డి ఇనాయతుళ్ళ రమేష్ వాని జెడ్. పి. హెచ్. బాలికల పాఠశాల, ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


వ్యాస రచన, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలు

## నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

**కనేకల్ నవంబర్ 18:**
ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రెండో విడత డబ్బులను బుధవారం రైతుల అకౌంట్లో వేయడానికి సిద్ధం అయింది. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ డబ్బులు అందుకోవడానికి రైతులు సిద్ధంగా ఉంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరిస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జగదీష్ బాబు మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులను రైతులకు అందిస్తుందని అన్నారు. అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు మంజూరు కార్యక్రమం లో భాగంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు బుధవారం కనేకల్ ఆర్టీసీ బస్టాండ్ లో జరిగే సభలో పాల్గొంటారు అన్నారు. నియోజకవర్గం పరిధిలోని 38,508 మంది రైతులకు 28.958 కోట్లు రూపాయల నిధులను రైతులకు జమ చేయనున్నట్లు వారు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద 5000, పీఎం కిసాన్ కింద 2000 వేల రూపాయలు కింద రైతులు 7000 రూపాయలు అందుకుంటున్నట్లు తెలిపారు. కాబట్టి ఈ కార్యక్రమానికి రైతులు టిడిపి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ మన్నారెడ్డి ఉప్పర సంఘం చైర్మన్ ఆనంద్ రాజ్ వ్యవసాయ అధికారి జగదీష్ బాబు, ఈ ఓ ఆర్ డి చంద్రమౌళి,బిటి రమేష్ మాబు పీరా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


సభ ఏర్పాట్లలో పాల్గొన్న టీడీపీ నాయకులు అధికారులు

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి ఘనంగా లక్ష బిల్వార్చన

**తాడిపత్రి, నవంబర్ 18:**
పెన్నానది పరివాహక ప్రాంతంలో వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్న విషయం విదితమే. కార్తీక మాసం ఉత్సవాలలో భాగంగా 28వ రోజున మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి క్షీరాభిషేకం, అభిషేకాలు గావించిన అనంతరం లక్ష బిల్వార్చన చేపట్టారు. జంబులపాడు నుంచి బిల్వ పత్రాలను తీసుకొచ్చి లక్ష బిల్వార్చన చేశారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.


పుష్పాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి
శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన గావిస్తున్న దృశ్యం



మాస శివరాత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

## శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మాసశివరాత్రి ప్రత్యేక పూజలు

### స్వామివారికి పంచామృత, రుద్రాభిషేకం.. భక్తులకు అన్నప్రసాద వితరణ..

**బెళుగుప్ప, నవంబర్ 18 :**
బెళుగుప్పలో కొలువైన ధర్మస్థలం శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి పురస్కరించుకొని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే స్వామివారికి కలశ పూజ, పంచామృత, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు ఆలయానికి చేరుకొని, స్వామివారి కి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని మాసశివరాత్రి సందర్భంగా మహా శివపురాణం చదివి తీర్థప్రసాదాలు పొందారు. భక్తులకు కుమ్మరి మారయ్య, రేవతి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి



13వ మహా బహిరంగ సభ పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

## గార్లదిన్నెలో రైతు సంఘం 13వ జిల్లా మహాసభలు

### పోస్టర్లు విడుదల.. రైతుసంఘం నాయకులు..

**కనేకల్ నవంబర్ 18 :**
ఈనెల 27,28 తేదీల్లో గార్లదిన్నెలో జరుగు 13వ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు కోరి నాగరాజు, రైతు సంఘం మండల అధ్యక్షుడు జై చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర నాయకులు వి రాంభూపాల్ జిల్లా రైతు సంఘం నాయకులు జిల్లా నలుమూలల నుండి రైతు ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలోని రైతాంగ సమస్యలపై తీర్మానాలు ఆమోదించడంతోపాటు నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని తెలిపారు. జిల్లాలో రైతు సమస్యలపై రైతు సంఘం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిందని ఫలితంగా అనేక రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. ప్రధానంగా జిల్లాలోని సాగునీటి సమస్య పరిష్కారానికి జలాగ్రహ దీక్ష 24 గంటలపాటు నిర్వహించడం జరిగిందన్నారు. పంట నష్టపరిహారం కోసం పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉరవకొండ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేయడం జరిగింది. 54 డి రోడ్డు నిర్వాసితుల సమస్యల కోసం పోరాటం చేసి నిర్వాసితులకు పరిహారం ఇచ్చేంతవరకు పోరాటం చేశామన్నారు. నాసిరకం పత్తి విత్తనాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇన్సూరెన్స్ టమోటా రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని జిల్లాలోని బలవంతపు భూసేకరణ ఆపాలని పోరాటం చేయడం జరిగింది. పండ్లతోటల రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన చీని మార్కెట్ యార్డులో ఈనామా వ్యవస్థ రద్దుచేసి వేలంపాట ద్వారా అమ్మకాలు జరపాలన్నారు అరటి మొక్కజొన్న మిరప రైతులు సమస్యలపై పోరాటాలు చేసి ఈ మహాసభలో జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. రైతు సంఘం జిల్లా మహాసభల సందర్భంగా 27వ తేదీ గార్లదిన్నెలో ర్యాలీ బహిరంగ సభ జరుగును కావున జిల్లాలో ఉన్న ప్రతి రైతు విజయవంతం చేయాలని కోరారు.

## ఆదోని జిల్లా చేయడానికి ఎవరూ వ్యతిరేకం కాదు

### మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ..

**ఆదోని, నవంబర్ 18 :**
ఆదోనిని జిల్లా చేయడానికి ఎవరు వ్యతిరేకం కాదని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం నాయకుడు మీనాక్షి నాయుడు స్పష్టం చేశారు. ఆదోని జిల్లా కోసం, పెద్ద హరివాణం మండలం కోసం పెద్దారవాణం ప్రజలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం వద్ద సాగిస్తున్న దీక్ష కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో శిబిరం వద్దకు వచ్చి ఆదోని జిల్లా కోసం చేసే ఆందోళనకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఆదోనిలో పుట్టిన వారు, ఆదోనికి వచ్చి ఇక్కడే స్థిరపడి ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఆదోని పట్టణం జిల్లా కావాలని కోరుకుంటున్నారని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆదోని జిల్లా కావాలంటే ఎమ్మిగనూరు, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు ప్రాంతంలో కూడా అందరూ కలిసి పర్యటించి ఆదోనిలో ఒక సమావేశం నిర్వహించాలని ఐదు నియోజకవర్గాలలో జిల్లా ఉద్యమం ఉదృతం కావాలని మీనాక్షి నాయుడు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకొని వస్తానని అన్నారు. తెలుగుదేశం, వైకాపా, బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్ పార్టీలు, ఎంఐఎం ఎంఐఎం పార్టీలో అందరు కలిసి ఉద్యమాన్ని ఉధృతంగా నడపాలని అందుకు ఏ పార్టీ కూడా వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి ఆదోని జిల్లా చేయడానికి ఎవరు వ్యతిరేకించడం లేదని దయచేసి విమర్శలు చేయవద్దని కోరారు. ఆదోని పెద్ద మండలం అని విభజన చేయాలని చంద్రబాబు నాయుడు దృష్టికి తాను తీసుకొని వచ్చిన తర్వాత ప్రభుత్వం పడిపోయిందని ఆయన అన్నారు పెద్ద హరివాణం ప్రజలు కూడా ఇతర గ్రామాల ప్రజలను మద్దతును కూడా తీసుకొని వారిని కూడా ఉద్యమంలోకి తీసుకురావాల్సిన అవశ్యకత ఉందని మీనాక్షి నాయుడు స్పష్టం చేశారు ఆదోని జిల్లా కోసం తాను ఎప్పుడూ మద్దతు ఇస్తానని స్పష్టం చేశారు. తెలుగుదేశం నాయకులు ఉమాపతి నాయుడు, రంగన్న, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆదోని జిల్లా, పెద్దహరివాణం మండలం కోసం దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

# ఇండో, యుఎస్ వ్యాపార ఒప్పందాలతో రైతులకు ద్రోహం

### రైతులకు ఒక బ్లాక్ డే .. అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు రాజన్ క్షీరసాగర్..

**ఆదోని నవంబర్ 18:**
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇండో యుఎస్ రైతు ఆర్థిక సంబంధాల ఒప్పందాల వల్ల భారతదేశం రైతులకు తీరని ద్రోహం జరిగిందని అఖిల భారత కిసాన్ సభ దేశ అధ్యక్షులు రాజ్యం క్షీరసాగర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదోనిలో రోషన్ గార్డెన్ లో మంగళవారం ప్రారంభమైన రాష్ట్ర పత్తి రైతుల సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇండో యుఎస్ రైతు ఆర్థిక ఒప్పందాల వల్ల భారత రైతులకు ఒక శాపంగా మారి ఆరోజు ఒక బ్లాక్ డే అని ఆయన కేంద్ర ప్రభుత్వ చర్యలను తీవ్రంగా విమర్శించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆ ఒప్పందాలను తిరస్కరించాలని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇండో యుఎస్ ప్రభుత్వాలతో చేసుకున్న ఒప్పందాల వల్ల పత్తి, సోయాబీన్, వరి, మొదలగు పంటలు రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పత్తి రైతులకు ఎలాంటి నిబంధనలు లేకుండా సిసిఐ సంస్థ ఒక్కో ఎకరానికి 11 నుంచి 12 క్వింటాళ్ల మేరకు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు అలాగే క్వింటాల్ పత్తికి కనీసం మద్దతు ధర 12 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రెండు కలిపి రైతులకు గిట్టుబాటు ధర పైన బోనస్ ధర చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే కేరళ ప్రభుత్వం వరి పండించే రైతులకు గిట్టుబాటు ధరతో పాటు అదనంగా 700 రూపాయల చొప్పున బోనస్ తెలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా పత్తి పంటకు పత్తి పంటకు బోనస్ ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు తలవగి సీడ్ విత్తన చట్టాన్ని తీసుకొని రావటం వల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని చెప్పారు. ఇండో యుఎస్ తో కుదిరించుకున్న ఈ యొక్క విత్తనాల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్ల రైతులకు కార్పొరేట్ సంస్థలు ఎక్కువ ధరలకు విత్తనాల అమ్మడం కాకుండా వాటి వల్ల భూసార మొత్తం నశిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంప్రదాయక విత్తనాలను రైతులు విద్య వారిని కార్పొరేట్ సంస్థల విత్తనాల వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అఖిల భారత కిసాన్ సభ దేశ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య మాట్లాడుతూ గతంలో కార్పొరేట్ సంస్థ బీటీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు అమ్ముతుండగా కొల్లి నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు ఆధ్వర్యంలో రైతు సంఘం ఆందోళన చేసి ధరలను తగ్గించడం జరిగిందని ఆయన అన్నారు గిట్టుబాటు ధరల పైన రైతు మేలుకొరకు స్వామినాథం చేసిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. 12 వేలకు క్వింటాల్ పత్తి ధర కొనుగోలు చేసేలా ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి రైతులకు సబ్సిడీ ఇవ్వడం వల్ల టెక్స్టైల్ కార్మికులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విత్తనాల వ్యాపారులు నకిలీ విత్తనాలు, నాసిరకం విత్తనాలు అమ్మడం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారు కాబట్టి నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులను ఉరితీయాలని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాల వల్ల ముఖ్యంగా పత్తి రైతులు చాలా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాతో చేసుకున్న రైతాంగ ఒప్పందాలు అన్నిటిని కూడా రద్దు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

రెండు రోజులపాటు జరిగే రైతు సదస్సులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా రైతు సంఘం కార్యదర్శి జగన్నాథం, రైతు సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, జిల్లా కార్యదర్శి పంపాడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, సిపిఐ పట్టణ కార్యదర్శి వీరేష్, సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, రైతు సంఘం నాయకులు ఆదినారాయణ రెడ్డి తదితరులు సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్ర నలుమూలల నుండి పత్తి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పత్తి రైతుల సదస్సులో మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు



రాష్ట్రస్థాయి పత్తి రైతుల సమావేశానికి హాజరైన రైతులు



మాట్లాడుతున్న అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు రాజన్ క్షీరసాగర్ ,ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య

## కన్యతీర్థంలో చల్లా రాజగోపాల్ అన్నాభిషేకం

### స్వామి వారికి ప్రత్యేక పూజలు .. చల్లాకు కమిటీ సభ్యులు సన్మానం ..

**ప్రొద్దుటూరు, నవంబర్ 18 :**
జమ్మలమడుగు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కన్యతీర్థంలోని ఆలయంలో ప్రొద్దుటూరు టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నాభిషేకం చేశారు. మంగళవారం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి సమేత సుందరేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ, కన్యతీర్థంలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి, సుందరేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం పుణ్యఫలంగా భావిస్తున్నానని ఆ బాల త్రిపుర సుందరి దేవి, సుందరేశ్వర స్వామి ఆశీస్సులు భక్తులకు మెండుగా ఉండాలని కోరానని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనను పూలమాలతో ఘనంగా సత్కరించారు . చల్లా వారి కుటుంబ సభ్యుల పేరున అభిషేకాలు, అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈలాంటి పుణ్యకార్యంలో తాను పాల్గొన్నడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనకు ఇంత గౌరవంగా ఆరాధ్యమివ్వడం పట్ల అందరికీ ఆయన అభినందనలు తెలిపారు.



చల్లా రాజగోపాల్ యాదవ్‌ను సత్కరిస్తున్న ఆలయ అర్చకులు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న చల్లా రాజగోపాల్ యాదవ్.

## కూటమి పాలనలో రాయలసీమకు తీవ్ర అన్యాయం

### మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ..

**అనంతపురం, నవంబర్ 19 :**
రాయలసీమకు చంద్రబాబు నాయుడు పాలనలో తీవ్ర అన్యాయం జరుగుతోందని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ మండిపడ్డారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రంగా విడిపోయిన తర్వాత అప్పుడు జరిగిన శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధానితో పాటు, ఈ ప్రాంతానికి ఉపయోగపడే విధంగా ఎన్నో ఒప్పందాలు చేశారన్నారు.
చివరకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌గా విడిపోయిన తర్వాత కూడా శ్రీకృష్ణ కమిటీ రాయలసీమకు అభివృద్ధి చేకూర్చే విధంగా కొన్ని ప్రతిపాదనలు చేసింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రకాలుగా రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తూ వస్తున్నారన్నారు. రాయలసీమలో న్యాయ యూనివర్సిటీ, అలాగే హైకోర్టు వంటి వాటిని కూడా ఈ ప్రాంతంలో లేకుండా కక్షగట్టి పాలన సాగిస్తున్నారు. చంద్రబాబు గారు తను రాయలసీమలో పుట్టిన కూడా ఈ రాయలసీమ ఔన్నత్యాన్ని కాలరాస్తున్నారు. అసలు రాయలసీమ'.. తెలుగు నేలపై ఈ పేరుకు ప్రత్యేకత ఉంది. సరిగ్గా 93 ఏళ్ల కిందట 1928 నవంబర్ 18న ఈ ప్రాంతానికి ఆ పేరు పెట్టారన్నారు. మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం విడిపోవాలనే ఉద్దేశంతో ఆంధ్ర మహాసభలు జరిగాయి. ఆంధ్ర మహాసభల్లో భాగంగా సీడెడ్ జిల్లాల సమావేశాలు 1928 నవంబర్ 17, 18 తేదీల్లో నంద్యాలలో జరిగాయి. సీడెడ్ లేదా దత్త మండలం అన్న పదం బానిసత్వాన్ని సూచిస్తూ అవమానకరంగా ఉందన్న ఉద్దేశంతో దీన్ని మార్చాలన్న ప్రతిపాదనలు ఆ సమావేశాల్లో వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన చిలుకూరి నారాయణ రావు సీడెడ్ బదులు రాయలసీమ అన్న పేరు వాడాలని ప్రతిపాదన చేశారన్నారు.

# ఇద్దరు సైబర్ దొంగల అరెస్ట్

### నకిలీ సీబీఐ, డిజిటల్ అరెస్ట్‌ల పేర బెదిరింపులు వేర్వేరు రాష్ట్రాలలో మల్టిపుల్ బ్యాంక్ ఖాతాల ద్వారా లావాదేవీలు రూ.97లక్షలు నగదు ఫ్రీజ్, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం మదనపల్లె డీఎస్పీ మహేంద్ర..

**మదనపల్లె, నవంబర్ 18 :**
వివిధ సెల్ నెంబర్లలో సీఐడీ, సీబీఐ వంటి పోలీస్ వస్త్రాలతో ప్రొఫైల్ ఫోటోలతో కాల్స్ చేసి బ్యాంక్ ఖాతాలలో దాచుకున్న డబ్బులను దోచుకుంటున్న సైబర్ క్రైమ్ నేరగాళ్ళపై మదనపల్లె పోలీసులు పంజా విసిరారు. ఇద్దరు సైబర్ నేరగాళ్ళని అరెస్టు చేశారు. నకిలీ సీబీఐ, సీఐడీ పోలీసుల డిజిటల్ అరెస్ట్‌ల పేరుతో బెదిరింపులకు పాల్పడుతూ.. ఏకంగా ఖాతాలలోని లక్షలాది రూపాయలు లూటీచేసి, వేర్వేరు రాష్ట్రాలలో మల్టిపుల్ బ్యాంక్ ఖాతాల ద్వారా లావాదేవీలు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. హైదరబాదు నగరం మియాపూర్ ప్రాంతం, మయూరినగర్ ఏరియా స్కైల్యాండ్ హైట్స్ ప్లాట్‌నెంబరు 502లో ఉంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి చంద్రశేఖర్ వెంకటేష్(35), మియాపూర్ ఏరియా జేపీనగర్ ప్రాంతం ప్లాట్ నెంబరు 4-67లో నివాసం ఉంటున్న ఉమామహేశ్వర్‌రావు కుమారుడు ఎలిగపల్లి వినోద్‌యాదవ్(45)లను అరెస్ట్ చేసారు. ఆ ఇద్దరు దొంగల ఖాతాలలో ఉన్న రూ.97లక్షలు నగదును ఫ్రీజ్ చేసి, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు అందరూ చాలా అప్రమత్తంగా ఉండాలని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రెండవపట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ మహేంద్ర మాట్లాడారు. ఏలాంటి సందేశాత్మక కాల్స్ వస్తే.. 1930కి కాల్ చేయాలని డీఎస్పీ మహేంద్ర వెల్లడించారు. వినోద్‌కుమార్ డైరెక్షన్‌లో హైదరాబాద్‌కు చెందిన ఢిల్లీ వెళ్ళి, అక్కడి సైబరు ముఠా సాహు, దీపక్, జాక్‌లతో కుమ్మక్కై, మదనపల్లె పట్టణానికి చెందిన గార్ల కృష్ణవేణమ్మ(72)కు చెందిన వాట్సాప్ ఫోన్ నెంబరుకు ఫోన్ చేసి సీబీఐ పోలీస్ అధికారులు అంటూ ఫోన్ చేసి, మీ ఆధార్ నెంబరు హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులో ఉందని చెప్పి, మీ వాళ్ళను అరెస్టు చేయాల్సి ఉందని కృష్ణవేణమ్మను బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో ఆమె భయపడి రూ.36లక్షలు వేర్వేరు బ్యాంకు ఖాతాలలో జతచేశారు. వారి బంధువుల ద్వారా అసలు విషయం తెలుసుకుని మదనపల్లె రెండవ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేశారు. సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా వారి సిబ్బంది వేణు, భద్రానాయక్, రవినాయక్, జిల్లా సైబర్ క్రైమ్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంతో ఇద్దరు నేరగాళ్ళను అరెస్టు చేశారు. వారి బ్యాంకు ఖాతాలలో రూ.97లక్షలు ఫ్రీజ్ చేసి, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ మహేంద్ర వెల్లడించారు. చాలామంది బెంగుళూరు, చెన్నై, బొంబాయి, పూనే, హైదరాబాదు ప్రాంతాలలో సాఫ్ట్‌వేర్‌లుగా, చిన్నచిన్న పనులు, వ్యాపారాలు చేసుకుంటున్నారు. సీఐడీ, సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ, ఆర్‌బీఐ, పోలీస్ అధికారుల పేరుతో వస్తున్న ఫోన్‌కాల్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టిపరిస్థితుల్లో నమ్మవద్దని, అలా ఎవరైనా ఎలాంటి సందేశాత్మక కాల్స్ వచ్చిన వెంటనే, సైబర్ హెల్ప్‌లైన్ నెంబరు 1930కి సమాచారం ఇవ్వాలని కోరారు.
అన్నమయ్య జిల్లాలో సైబర్ నేరాలను బద్దలు కొడుతూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ, విచారణ వేగంగా కొనసాగుతోందని, ఇంకా మరిన్ని కేసులలో అరెస్టులు ఉంటాయని డీఎస్పీ పేర్కొన్నారు. ఈకేసులో ప్రతిభ కనబరచిన మదనపల్లె రెండవ పట్టణ సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా, హెడ్‌కానిస్టేబుల్ వేణు, కానిస్టేబుల్ భద్రానాయక్, రవినాయక్, జిల్లా సైబర్ క్రైమ్ సిబ్బందిని అన్నమయ్య జిల్లా ఎస్పీ, మదనపల్లె డీఎస్పీ చేతుల మీదుగా క్యాష్ రివార్డులు అందజేశారు.



సైబర్ నేరగాళ్ల అరెస్ట్‌లో ప్రతిభ కనబరచిన హెడ్‌కానిస్టేబుల్ వేణుకు క్యాష్ రివార్డ్ అందజేస్తున్న డీఎస్పీ మహేంద్ర, సీఐ, ఎస్ఐలు




మీడియాతో మాట్లాడుతున్న డీఎస్పీ మహేంద్ర



సైబర్ నేరగాళ్ల అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ మహేంద్ర, సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా

## పట్టాలెక్కనున్న జై హనుమాన్



తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.



# రాజశేఖర్ సరసన మరోమారు రమ్మక్రిష్ణ



యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు.


తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు.

ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి మూడ్ను గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్-రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజముంది అనేది తెలియాల్సి ఉంది.

## త్వరలోనే ఉస్తాద్ భగత్‌సింగ్ పూర్తి

దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన

గబ్బర్‌సింగ్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ , హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్‌లో వింటేజ్ లుక్‌ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్ శంకర్ అధికారికంగా వెల్లడించారు. అల్లరి నరేష్ హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్... ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు. పవన్‌కల్యాణ్ సరసన రాశీఖన్నా, శ్రీలీల నాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల రాశీఖన్నా కూడా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అలాగే పవన్‌కు సంబంధించిన షూట్ మొత్తం పూర్తయింది.





## జక్కన్న వ్యాఖ్యలపై వానరసేన మండిపాటు




ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'వారణాసి' సినిమా టైటిల్స్ గ్లింప్స్ వేడుకలో జక్కన్న చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని రాష్ట్రీయ వానరసేన ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్ నగర్ పోలీసుకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రాజమౌళి పై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు పోలీసులను కోరారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రాజమౌళి బాధతో పాటు అసహనానికి గురయ్యారు. స్టేజి మీద ఆయన మాట్లాడుతూ.. 'నాకు దేవుడి మీద నమ్మకం లేదు. నా తండ్రి విజయేంద్రప్రసాద్ నాతో మాట్లాడుతూ.. 'టెన్షన్ పడకు. అంతా హనుమ చూసుకుంటాడు. వెనకుండి నడిపిస్తాడు' అన్నారు. కానీ, సాంకేతిక లోపం కారణంగా ఈవెంట్ ఆగినపుడు ఇలాగేనా నడిపించేది అని కోపం వచ్చింది. నా భార్య రమాకు హనుమాన్ అంటే చాలా ఇష్టం. కానీ, ఎందుకిలా అయిందని నాకు కోపం వచ్చింది' అని అన్నారు. ఇదిలా ఉండగా మరో చిక్కులో ఇరుక్కున్నారు రాజమౌళి. హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు వివాదం కొనసాగుతుండగా 'వారణాసి' టైటిల్ పై ఫిల్మ్‌చాంబర్‌లో మరో నిర్మాత ఫిర్యాదు చేశారు. ఈ టైటిల్ తాను ఎప్పుడో రిజిస్టర్ చేసినట్లు తెలిపారు.

## మహారాణి నయన



నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.